2027లో బుల్లెట్ రైలు పరుగులు..

## తొలి కోచ్ సిద్ధం!




# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం 9 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## వడోదరాపై
# మోదీ ఎమోషనల్..



- "నా వడోదరా అద్భుతం"
- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

## సోషల్ మీడియాపై
# లోకేష్ సీరియస్..


సోషల్ మీడియా వినియోగంపై టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం

ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో తిప్పికొట్టాలని పిలుపు

ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం

అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



టీడీపీ కేంద్ర కార్యాలయంలో రెండో రోజు నిర్వహిస్తున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్ అంశంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు సోషల్ మీడియాను ఎంత వరకు యాక్టివ్‌గా వినియోగిస్తున్నారనే అంశంపై ఆయన ఆరా తీశాంసోషల్ మీడియాను నేతలు సమర్థంగా వినియోగించాలని లోకేష్ సూచించారు. సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దని.. దీనిపై సీరియస్‌గా దృష్టి పెట్టాలని చెప్పారు. ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని.. ప్రభుత్వ పనితీరుపై ఓపెన్‌గా మాట్లాడాలని నేతలకు సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం సెల్ఫీ వీడియోల ద్వారా తన సందేశాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని గుర్తుచేశారు తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టులకు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారానికి సంబంధించి సెల్ఫీ వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు లోకేష్ తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారుప్రతిపక్షాల పని ఎప్పుడూ బురదజల్లడమేనని వ్యాఖ్యానించిన లోకేష్.. వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. పార్టీ ఆదేశాలు, కార్యక్రమాలపై సోషల్ మీడియా టీమ్స్ తక్షణమే స్పందించేలా పనిచేయాలని అన్నారుజగన్‌కు సంబంధించిన వివరాలు2లో..

# తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్..

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలని శాసనసభలో తీర్మానం

తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి దామోదర రాజనర్సింహ

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే ఇందుకు కారణం

కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని తీర్మానంలో డిమాండ్



హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ం ప్రవేశపెట్టారు. దీనిపై మూజు వాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్.. సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మె ల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వివరాలు2లో..

## గజ్వేల్‌లో ఉద్రిక్తత.. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు బాహాబాహీ



సిద్దిపేట: మర్కుక్ మండలం దామరకుంట వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ ముట్టడికి వెళ్తున్న కాంగ్రెస్ నేతల కాన్వాయ్‌ను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకోగా, కాంగ్రెస్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగినట్లు సమాచారం.స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ ఎస్సీ నేతలు ఎర్రవల్లిలో డప్పులతో నిరసనకు పిలుపునిచ్చారు. దీంతో కాంగ్రెస్ నేతలకు పోటీగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాస పరిసరాల్లో 144 సెక్షన్ విధించి, వెంకటాపూర్, ఎర్రవల్లి శివారులో బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## కిలో ఉల్లిగడ్డలు
# 32 రూపాయలే:

మంత్రి నాదెండ్ల మనోహర్

సామాన్యులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు

కిలో ఉల్లిపాయలు రాయితీపై రూ.32కే అందించాలని నిర్ణయం

వచ్చే వారం నుంచి 115 రైతు బజార్లలో విక్రయాలు

చౌకడిపోల్లో కందిపప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి



# సెప్టెంబరు 11న మోదీ-పుతిన్ భేటీ



ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 11న రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ కానున్నారు. ఈ నెల 12-13 తేదీలలో ఢిల్లీలో భారత్ అధ్యక్షతన 18వ బ్రిక్స్ (దీ=×జూ) శిఖరాగ్ర సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఆ సమావేశానికి ముందు ఇరువురు దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. భారత్ తమకు వ్యూహాత్మక భాగస్వామి అని.. ఇరుదేశాల మధ్య భద్రత, అంతరిక్షం, ఇంధనం, రవాణా, సైన్స్ అండ్ టెక్నాలజీ సహా పలు రంగాలలో సహకారం విస్తరిస్తోందన్నారు.ఇరుదేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశంలో వాణిజ్యం, ఆర్థిక సంబంధాలకు పెద్దపీట వేయనున్నారని డిమిత్రి పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం, గల్ఫ్ ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం వంటి విషయాలపైనా చర్చలు జరిపే అవకాశం ఉందన్నారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ మధ్యవర్తిత్వం వహించడం తమకు అంగీకారమేనని తెలిపారు. యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఉక్రెయిన్‌తో చర్చలు తిరిగి ప్రారంభించడానికి అమెరికా చర్యలు తీసుకుంటోందన్నారు.బ్రిక్స్ ఇప్పుడు ఒక భారీ కూటమి..బ్రిక్స్ కేవలం ఒక సాధారణ సంస్థ మాత్రమే కాదని..అదొక ప్రధాన ప్రపంచ కూటమి అని డిమిత్రి అభివర్ణించారు. ఈ కూటమి మరింత విస్తరించాలని రష్యా కోరుకుంటోందన్నారు. బ్రిక్స్ సమావేశాల్లో మరిన్ని దేశాలు పాల్గొంటే బాగుంటుందని.. ఇతర దేశాలను ఆహ్వానించడానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారుభారత్‌తో అణు సహకారంపై దృష్టి..రష్యా-భారత్ సహకారంలో అణు శక్తిఒక కీలక రంగమని డిమిత్రి వివరాలు2లో..

## అన్నది నా తల్లిని.. నీ తల్లిని కాదు..హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్ ఫైర్..!



మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యలపై తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లిపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ హరీశ్‌రావును ప్రశ్నించారు. "అన్నది నా తల్లిని.. నీ తల్లిని కాదు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఆవేశం తనకు ఉండాలని, బీఆర్ఎస్ నేతలకు కాదని వ్యాఖ్యానించారు. సభలో మహిళా సభ్యులకు తాను, సభ గౌరవం ఇస్తామని స్పీకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు కోవా లక్ష్మిపై తనకు గౌరవం ఉందన్నారు. వారికి జరిగిన అసౌకర్యంపై నివేదిక వివరాలు2లో..

# వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి..

పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు పిలుపు..!



ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం అధికార కూటమి యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణంగా సమాయత్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన చారిత్రాత్మక విజయం కంటే కూడా స్థానిక సంస్థల పోరులో అత్యుత్తమ స్ట్రైక్ రేట్ సాధించడమే ప్రాథమిక లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ నాయకులకు, మంత్రులకు జోనల్ పరిశీలకులకు వివరాలు2లో..

### మైనర్ బాలికపై అత్యాచారం..

## నిందితుడికి మరణశిక్ష



టి.నగర్ (చెన్నై): తమిళనాడులోని తిరునెల్వేలిలో ఓ మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నాలుగేళ్ల క్రితం జరిగిన ఈ ఘటనలో ఒక నిందితుడికి న్యాయస్థానం మరణశిక్ష విధించింది. మరో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే.. (ఖుఎఅశ్రీ చీఖుఎబ చీవఘంతిరునెల్వేలికి చెందిన 16 ఏళ్ల బాధితురాలికి 2022లో పెయింటర్‌గా పనిచేసే మునీశ్వరన్ (25) పరిచయమయ్యాడు. రెండు వారాల పాటు వీరిద్దరూ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆ బాలికను అతడు మీనాక్షిపురంలోని తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ తన స్నేహితులు చిన్నకుట్టి, మురుగేశన్‌తో కలిసి బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ విషయాన్ని బాధితురాలు తన కుటుంబసభ్యులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోక్సో (ూూజూూ) చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. దీనిపై విచారణ జరిపిన ప్రత్యేక న్యాయస్థానం.. మంగళవారం తీర్పు వెలువరించింది. గతంలో తీవ్ర నేర చరిత్ర ఉన్న చిన్నకుట్టికి మరణశిక్ష విధించిన కోర్టు.. మురుగేశన్‌కు 20 ఏళ్లు, మునీశ్వరన్‌కు 13 ఏళ్లు చొప్పున జైలు శిక్ష విధించింది.

### రాత్రి వేళ మహిళ ఇంట్లోకి

## ప్రవేశించడం అటువంటి నేరం కాదు



రాంచీ: మహిళ ఉన్న ఇంటిలోకి రాత్రి వేళల్లో ప్రవేశించడం, ఆమె దుస్తులను ఎత్తడం భారతీయ శిక్షా స్మృతి ప్రకారం...అత్యాచారం లేదా అత్యాచార యత్నం నేరంగా పరిగణించలేమని ఝార్ఖండ్ హైకోర్టు పేర్కొంది. 26 ఏళ్ల క్రితం నమోదైన కేసులో దోషి దాఖలు చేసిన అప్పీల్‌పై న్యాయమూర్తి జస్టిస్ ప్రదీప్ కుమార్ శ్రీవాత్సవ ఈ మేరకు తీర్పు వెలువరించారు. 2006లో ట్రయల్ కోర్టు.. నిందితుడిని అత్యాచార యత్నం కేసులో దోషిగా నిర్ధారిస్తూ విధించిన నాలుగేళ్ల శిక్షను ఇప్పుడు సవరించారు. మహిళ మర్యాదకు భంగంకలిగించడం, బలప్రయోగం కేసుగా మార్చారు. ఆగస్టు 31న ఇచ్చిన ఈ తీర్పు ప్రతి సోమవారం అందుబాటులోకి వచ్చింది. అయితే, దోషి అప్పటికే 8 నెలలు కస్టడీలో ఉన్నందున తగిన శిక్ష అనుభవించినట్లుగానే పరిగణించాలని జడ్జి పేర్కొన్నారు.

## సోషల్ మీడియాపై లోకేష్ సీరియస్..

మొదటి పేజి తరువాయి

అంశాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు గుడ్డిగా సమర్థిస్తున్నారని లోకేష్ విమర్శించారు. అమరావతిని అంతర్జా తీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని.. ఈ విషయాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు.

## తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్..

మొదటి పేజి తరువాయి

వాయిదా పడింది.అంతకుముందు శాసనసభ కూడా తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. "స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది. సభామర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోంది. మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోంది. బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలి. శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలి" అని శాసనసభ తీర్మానించింది.

## సెప్టెంబరు 11న మోదీ-పుతిన్ భేటీ

మొదటి పేజి తరువాయి

పేర్కొన్నారు. 'అణు రంగంలో రష్యా ప్రపంచ అగ్రగామిగా ఉంది. ప్రపంచంలోని అన్ని దేశాల కంటే మేమే ఎక్కువ అణు విద్యుత్ కేంద్రాలను నిర్మిస్తున్నాం. భారత్‌లో కుడంకుళం ప్రాజెక్ట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భారత్‌లో నిర్మించబోయే మరో కొత్త ప్లాంట్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు.

# వడోదరాపై మోదీ ఎమోషనల్..

గుజరాత్:గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొం గిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు.ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు."ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు.ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయివడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయలే:

బహిరంగ మార్కెట్ కన్నా 30 శాతం తక్కువ ధరకే సరుకులఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. వంటింటి భారాన్ని తగ్గించే లక్ష్యంతో, కిలో ఉల్లిపాయలను కేవలం రూ.32కే రాయితీపై అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించారువచ్చే వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లు, ప్రత్యేక మొబైల్ కౌంటర్ల ద్వారా ఈ రాయితీ ఉల్లిపాయల విక్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఉల్లితో పాటు, చౌకధరల దుకాణాల (రేషన్ డిపోలు) ద్వారా రాయితీపై కందిపప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన పేర్కొన్నారుబహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 30 శాతం తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి



సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

# వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి..

మొదటి పేజి తరువాయి

ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. 2024 సాధారణ ఎన్నికల తర్వాత ఎన్డీయే కూటమి బలం గ్రామీణ, పట్టణ స్థాయిలలో ఏ విధంగా ఉందో అంచనా వేసుకోవడానికి ఈ స్థానిక పోరు ఒక సరైన వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి తొలిసారిగా ఎదుర్కొంటున్న స్థానిక ఎన్నికలు ఇవి కావడం వల్ల భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి విభేదాలు, సమన్వయ లోపాలు రాకుండా క్షేత్రస్థాయి వరకు పటిష్టమైన యంత్రాంగాన్ని నిర్మించాలని బాబు ఆదేశించారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్డీయే భాగస్వామ్య పార్టీలతో కలిసి నిర్ణయాలు తీసుకోవాలని, అలాగే పార్టీలో పాత, కొత్త నాయకులు కార్యకర్తల అనుభవాన్ని, ఉత్సాహాన్ని మిళితం చేస్తూ ఏకతాటిపై నడవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ వెళ్లి విస్తృతంగా వివరించాలని పిలుపునిచ్చారుఈ ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు చట్టబద్ధంగా 34 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేస్తామని, అవసరమైతే అంతకంటే ఎక్కువ సీట్లు కేటాయించడానికి సైతం వెనుకాడబోమని, అయితే ఒక్క శాతం కూడా తగ్గించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 1995 నాటి చట్టాన్ని అనుసరించి 34 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్టమైన న్యాయపోరాటం చేస్తోందని తెలిపారు. అలాగే, అభ్యర్థుల ఎంపికలో ప్రజా ఆమోదం, పనితీరు, కార్యకర్తల అభిప్రాయాలతో పాటు యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులను ఖరారు చేస్తే ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తుందని నొక్కి చెప్పారుఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాల అందించడంలో ప్రభుత్వం రికార్డు సృష్టిస్తోందని సీఎం గుర్తుచేశారు. వెలిగొండ ఫేజ్-1 ప్రారంభం, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అనకాపల్లికి నీటి విడుదల, హంద్రీ-నీవా కాల్వల ద్వారా రాయలసీమ చిట్టచివరి భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టుల విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రతిపక్షం చేస్తున్న కుట్రలు, తప్పుడు ప్రచారాలను నిరంతరం గమనిస్తూ క్షేత్రస్థాయిలోనే సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 7, 8 తేదీల్లో లీడర్‌షిప్ ట్రైనింగ్ కాంక్లేవ్ నిర్వహించి శ్రేణులను మరింత సిద్ధం చేస్తున్నామని, సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభమయ్యే 14 రోజుల ఓటర్ల వర్గీకరణ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో పర్యవేక్షించాలని ఆదేశించారు.

## అన్నది నా తల్లిని.. నీ తల్లిని కాదు..హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్ ఫైర్..!

మొదటి పేజి తరువాయి

కోరినట్లు తెలిపారు. నివేదిక అందిన వెంటనే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హరీశ్‌రావుకు సమాధానం ఇచ్చారుఅంతకుముందు హరీశ్‌రావు సభలో ఆవేశంగా మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై దాడి జరిగినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ముగ్గురు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై కేసులు పెట్టారని పేర్కొన్నారు. గౌరవ సభ కాస్తా కౌరవ సభగా మారిందంటూ మండిపడ్డారుదీనిపై స్పందించిన స్పీకర్ ప్రసాద్ కుమార్.. "మీరు చెబితే నేను వినట్లేదా? నేను మాట్లాడుతుంటే మీకెందుకంత ఆవేశం.? మీకు కాదు.. ఆవేశం నాకు ఉండాలి. మీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. సభలో మహిళా సభ్యుల గౌరవానికి ఎలాంటి భంగం కలగ కుండా చూస్తామని స్పష్టం చేశారుసబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు సంబంధించిన ఘటనపై నివేదిక ఇవ్వాలని ఇప్పటికే ఆదేశించినట్లు స్పీకర్ తెలిపారు. నివేదిక అందిన తర్వాత దాని ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సభా వ్యవహారా ల్లో నిబంధనలకు అనుగు ణంగానే నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎదుట నిన్న చోటుచేసుకున్న పరిణా మాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం కలిసి పరామర్శించారు. స్పీకర్ ఛాంబర్‌లో ఆయనను కలిసిన సీఎం, నిన్నటి ఘటనలపై విచారం వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యు లైన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఏసీబీ వలలో వారాడ వీఆర్‌వో

చీడికాడ: అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం వారాడ వీఆర్‌వో సూర్యనారాయణ ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిరికివానిపాలెం గ్రామానికి చెందిన ఓ రైతుకు మ్యూటేషన్ చేసి, 1బీ ఇవ్వడానికి.. వీఆర్వో సూర్యనారాయణ రూ.20 లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధిత రైతు విశాఖపట్నంలోని ఏసీబీని ఆశ్రయించారు. మంగళవారం కె.కోటపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు నుంచి రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ వీఆర్‌వో 2022లోనూ నాతవరం మండలంలో రైతు నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారని విశాఖపట్నం ఏసీబీ ఏఎస్పీ హర్షిత, డీఎస్పీ



రమణమూర్తి మీడియాకు తెలిపారు. పట్టుబడిన వీఆర్‌వోపై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు చెప్పారు.

### శక్తి పీఠం జోగులంబా

## ఆలయానికి కొత్త శోభ!



హైదారాబాద్ : దక్షిణ కాశీగా పేరొందిన ఐదవ శక్తిపీఠం గద్వాల అలంపూర్ జోగులాంబ ఆలయం కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ స్కీమ్ నిధుల సహకారంలో కొత్త శోభ సంతరించుకుంది. ప్రసాద్ (తీర్థ యాత్ర పునరుజ్జీవన అడ్వాన్స్)స్కీమ్ కింద దాదాపు 39 కోట్ల కేంద్ర నిధులతో ఆలయ రూపురేఖలు మారిపోయి.. పూర్వ వైభవం సంతరించు కుంది. ప్రపంచపటాలు పరిశీలించండియాత్రికుల కోసం అత్యాధునిక ఫెసిలిటేషన్ సెంటర్, తుంగభద్ర నదీ తీరాన సరికొత్త ఘాట్లు, కాంప్లెక్స్‌లు, సౌకర్యవంతమైన రోడ్లు, లైటింగ్ తో అలంపూర్ జోగులాంబ ఆలయ పరిసరాలు సుందరంగా మారిపోయి అద్భుతమైన ఆధ్యాత్మిక టూరిజం హబ్‌గా రూపుదిద్దుకుంది. జోగులాంబ ఆలయ అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ వీడియోను ఎక్స్ లో పోస్టు చేశారుఆలయ చరిత్ర.జోగులాంబ గద్వాల్ జిల్లా, అలంపూర్ తుంగభద్ర, కృష్ణ నదుల సంగమ ప్రాంతం. చాళుక్యుల కాలంలో నిర్మితమైన ఈ క్షేత్రం, చుట్టూ ప్రాచీన నవబ్రహ్మ ఆలయాలతో అలరారుతోంది. క్రీ.శ.6వ శతాబ్దంలో చాళుక్యరాజులు ఈ ఆలయాన్ని నిర్మించారు. గోపురాలు, వాటిపై శిల్పకళ సహా మొత్తం ఆలయ నిర్మాణం అప్పటి నిర్మాణశైలికి సాక్ష్యాలుగా నిలుస్తాయి. 13-14 శతాబ్దంలో మొఘలులు, బహమనీ సుల్తానులు దండయాత్ర చేసి.. ఆలయాన్ని నాశనం చేశారు. చాలా విగ్రహాల్ని విరగొట్టేశారు. విజయనగర చక్రవర్తి రెండో హరిహర రాయలు... బహమనీ సైనికులను బలంగా అడ్డుకోవడంతో దాడులకు బ్రేక్ పడింది. ఆ సమయంలో భక్తులు.. జోగులాంబ, శక్తి నవ రూపాల మూల విరాట్టులను దగ్గర్లోని నవబ్రహ్మ ఆలయానికి తరలించి దాచిపెట్టారు. ఆ తర్వాత మళ్లీ కొత్త ఆలయాన్ని నిర్మించి అమ్మవారిని పునఃప్రతిష్టించారు.చాళుక్యుల తర్వాత కాకతీయ రాజులు కూడా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారు. కొన్ని ఆలయాల్ని మళ్లీ నిర్మించారు. శక్తిరూపంగా అమ్మవారు కొలువైన అత్యంత పవిత్ర స్థలాలు 18 అష్టాదశ శక్తి పీఠాలలో అలంపూర్ జోగులాంబ శక్తీ పీఠం ఒకటిగా నిలిచింది. కాశీ నగరానికి వరుణ, అసి అనే నదులున్నట్టే అలంపురానికి కూడా ఇటు వేదవతి -- నాగావళి నదులున్నాయి. అందుకే ఈ నగరాన్ని దక్షిణ కాశి అని కూడా అంటారతండ్రి దక్షుడు యజ్ఞం చేపట్టాడని తెలిసి పిలుపు రాకపోయినా వెళుతుంది సతీదేవి. అక్కడ అవమానాలు ఎదుర్కొని అగ్నిగుండంలో పడి ప్రాణత్యాగం చేసుకుంటుంది. సతీదేవిపై ప్రేమతో శివుడు ఆ దేహాన్ని భుజాన ధరించి లోకాలు తిరుగుతుంటాడు. ఇక శివుడిని మళ్లీ తన కార్యంలోకి దించేందుకు శ్రీ మహావిష్ణువు సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ముక్కలుచేస్తాడు. అమ్మవారి శరీరం ముక్కలుగా పడిన ప్రదేశాలే అష్టాదశ శక్తి పీఠాలు. అందులో భాగంగా దంతాలు పడిన ప్రదేశమే అలంపూర్. ఇక్కడ అమ్మవారు తేజోవంతంగా దర్శనమిస్తుంది. గాల్లో తేలే కేశాలు...వాటిలో బల్లి, తేలు, గబ్బిలం, కపాలం కనిపిస్తాయిఎవరి ఇంట్లో అయినా జీవకళ తగ్గితే అక్కడ బల్లుల సంఖ్య పెరుగుతుందని..ఆ కళ మరింత క్షీణిస్తే అక్కడికి తేళ్లు చేరుతాయని...ఆ తర్వాత దశలో గబ్బిలాలు చేరుతాయని చెప్పడమే అమ్మవారి రూపం వెనుకున్న ఆంతర్యం. ఇంట్లో జరిగే శుభాశుభాలకు జోగులాంబ ప్రతిరూపం అని.. అందుకే అమ్మను గృహచండిగా పిలుస్తారు నవ బ్రహ్మ ఆలయాలు ప్రత్యేకం.అలంపూర్ లో అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన జోగుళాంబదేవాలయంతో పాటూ నవబ్రహ్మ ఆలయం కూడా ఉంది. ప్రపంచం మొత్తం మీద బ్రహ్మదేవుడికి ఉన్న ఆలయాల సంఖ్య చాలాతక్కువ. రాజస్థాన్ లోని పుష్కర్ లో బ్రహ్మకు ఆలయం ఉంది..ఆ తర్వాత తెలంగాణలో అలంపూర్ లో కూడా బ్రహ్మకు దేవాలయం ఉంది. ఇక్కడ బ్రహ్మ 9 రూపాల్లో దర్శనమిస్తాడు. బాలబ్రహ్మేశ్వర, విశ్వబ్రహ్మ, కుమారబ్రహ్మ, అర్థబ్రహ్మ, తారక బ్రహ్మ, గరుడ బ్రహ్మ, పద్మ బ్రహ్మ, స్వర్గ బ్రహ్మ, వీరబ్రహ్మ పేర్లతో దర్శనమిస్తాడు. ఈ ఆలయాన్ని సందర్శిస్తే అంతులేని జ్ఞానం, సంపద కలుగుతుందని భక్తుల విశ్వాసం.

### 2027లో బుల్లెట్ రైలు

## పరుగులు.. తొలి కోచ్ సిద్ధం!

ముంబయి:దేశంలో పరుగులు పెట్టేందుకు మొదటి బుల్లెట్ రైలు సిద్ధమవుతోందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. భారతదేశపు మొట్టమొదటి హై-స్పీడ్ రైలు ప్రాజెక్ట్ ముంబయి-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ (హీూనూ=) కారిడార్ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. రాబోయే కొద్ది నెలల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం కీలకమైన మైలురాయిని చేరుకోవచ్చని తెలిపారు. 2027లో సూరత్-బిలిమోరా స్టేషన్ల మధ్య బుల్లెట్ రైలు సేవలను మేర ఉన్న ముంబయి-అహ్మదాబాద్ కారిడార్‌లో ఈ సెక్షనే వాపి-సూరత్ విభాగంలో హైస్పీడ్ కారిడార్ పనులు డిసెంబర్ 2026 నాటికి పూర్తి అవుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. బుల్లెట్ రైలు లోని మొదటి కోచ్ ఇప్పటికే తయారైందని, వచ్చే ఏడాది మే నెలలో ట్రయల్ రన్ కోసం దీన్ని పట్టాలపైకి తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

# రెండు తెలుగు రాష్ట్రాల్లో వడ్డెరల ఐక్యతా నినాదం - బీసీ పార్టీగా బలపడాలని పిలుపు



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగు ప్రజలందరిలో వడ్డెరలు ఒకే కుల సభ్యులుగా ఏకమై ఒకే పార్టీగా ముందుకు సాగాలని వడ్డెర పెద్దలు పిలుపునిచ్చారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లోని వడ్డెర సంఘాల ఆధ్వర్యంలో గుంటూరులో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల నుండి వడ్డెర సంఘం ముఖ్య నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వడ్డెర పెద్దలు మాట్లాడుతూ, ఇప్పటివరకు మనం విడివిడిగా ఉన్నామని, ఇకపై అలా కాకుండా మన బీసీ సంఘాలు, మన వడ్డెర సంఘం అంతా కలిసి ఒక బలమైన బీసీ పార్టీగా ఏర్పడాలని కోరారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వడ్డెరలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలంటే మనమంతా ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో వడ్డెరల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లేదని, అందుకే ఇకపై ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకుందామని తీర్మానించారు. రెండు రాష్ట్రాల్లోని వడ్డెర పెద్దలు మొత్తం ఈ విషయంపై ఏకాభిప్రాయానికి వచ్చారు.త్వరలోనే ప్రతి జిల్లాలో వడ్డెర ఆత్మీయ సమావేశాలు, యువజన చైతన్య సదస్సులు నిర్వహించి, వడ్డెర బిడ్డలందరినీ ఏకం చేస్తామని

# వడ్డెరల బతుకులు ఎప్పుడు మారేది? – ఇకనైనా మేల్కోవాల్సిన సమయం వచ్చింది






ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

గుంటూరు:వడ్డెరలంటేనే రాయి పుట్టడం, రాయి కొట్టడం. తరతరాలుగా ఇదే పని చేస్తూ మన బతుకులు ఇలాగే గడిచిపోతున్నాయి. మనం ఎప్పుడు మారేది? మన పిల్లల చదువులు ఎప్పుడు ముందుకు వచ్చేది? అని వడ్డెర పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగిన వడ్డెర సంఘం సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లోని వడ్డెరలు ఇప్పటికైనా మేల్కొనాలని పిలుపునిచ్చారు."మన తాతలు, తండ్రులు రాయి కొట్టారు, మనం కూడా అదే పని చేస్తున్నాం. ఇలా ఎంతకాలం? మన పిల్లలకు చదువు లేదు, ఉద్యోగాలు లేవు, పదవులు లేవు. ఇప్పటికైనా మనం చదువుకోవాలి, మన హక్కుల కోసం కొట్లాడాలి" అని వారు అన్నారు.రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజల్లో వడ్డెరలు ఒకే కుల సభ్యులుగా ఏకమై, ఒకే పార్టీగా, బీసీ పార్టీగా బలంగా ముందుకు రావాలని తీర్మానించారు. మన బీసీ సంఘాలు, మన వడ్డెర సంఘం అంతా కలిసి పదవుల కోసం, ఉద్యోగాల కోసం కొట్లాడే టైం వచ్చిందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వడ్డెర పెద్దలు స్పష్టం చేశారు.ఇకపై ప్రతి వడ్డెర బిడ్డ చదువుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాలు, రాజకీయ పదవుల్లో వడ్డెరలకు న్యాయమైన వాటా దక్కేవరకు పోరాటం ఆగదని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# పల్నాడు జిల్లా: చిలకలూరిపేటలో విషాదం - మైనర్ బాలికకు జరిగిన అక్రమ అబార్షన్, మైనర్ బాలిక మృతి

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

**చిలకలూరిపేటలో విషాదకర ఘటన:**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట పరిధిలో ఒక అమానుష ఘటన వెలుగు చూసింది. అస్సాం రాష్ట్రానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలిక అస్తుఫుల్ నూరి, బోయపాలెంలోని సక్కు అనే స్పిన్నింగ్ మిల్లులో కార్మికురాలిగా పనిచేస్తోంది. ఈమె అబ్దుల్ కలాం అనే వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ప్రస్తుతం ఆమె ఆరు నెలల గర్భిణిగా ఉంది.

అనధికారిక అబార్షన్ మరియు ప్రాణాపాయం:

కడుపులో ఉన్న గర్భాన్ని ఉంచుకోవడం ఇష్టం లేక, వారు తీవ్రమైన నిర్ణయం తీసుకున్నారు. బోయపాలెంలోని ఒక అనధికారిక మెడికల్ షాపు నుండి ఎటువంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్ (మీప్రో) కిట్లను కొనుగోలు చేశారు. ఏమాత్రం వైద్యుల పర్యవేక్షణ, సలహాలు లేకుండా



ఇంట్లోనే స్వయంగా మూడ్రోజుల పాటు ఆ టాబ్లెట్లు వాడారు.దీనివల్ల మూడో రోజు రాత్రి బాలికకు తీవ్ర అస్వస్థత కలగడం, రక్తస్రావం కావడంతో పరిస్థితి విషమించింది. వైద్యుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఈ ప్రాణాంతక పరిస్థితి తలెత్తిందని, ఇటువంటి అనధికారిక మెడికల్ షాపుల గుట్టు రట్టు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చిలకలూరిపేట మున్సిపాలిటీలో వార్డు పునర్విభజన ముసాయిదా నోటిఫికేషన్ విడుదల.



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలో వార్డుల పునర్విభజనప్రక్రియలో భాగంగా ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు నోటిఫికేషన్ ప్రతులను అందజేశారు. జనాభా, భౌగోళిక పరిస్థితులు, పరిపాలన సౌలభ్యం, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని వార్డుల సరిహద్దులను నిర్ణయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముసాయిదాపై ఎవరికైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే నిర్ణీత గడువులోగా లిఖిత పూర్వకంగా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అందిన అభ్యంతరాలు మరియు సూచనలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తుదివార్డుపునర్విభజననోటిఫికేషన్నువిడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతుందని ప్రజలు తమ అభిప్రాయాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

# బాపట్ల హైవేపై కూలిన భారీ గాంట్రీ బోర్డు



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

**ఘటన వివరాలు:**

బాపట్ల హైవేలోని వీ కనెక్షన్ సమీపంలో ఒక భారీ గాంట్రీ బోర్డు సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలి తీవ్రత కారణంగా రోడ్డుపై కుప్పకూలిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈ వర్షం సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

**ట్రాఫిక్ అంతరాయం మరియు ప్రజల డిమాండ్లు**

ఈ భారీ బోర్డు రోడ్డుపై పడిపోవడంతో హైవేపై వాహనాల రాకపోకలకు కొంతసేపు తీవ్ర అంతరాయం ఏర్పడింది, దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ?ప్రమాదకరంగా మారిన మిగతా భాగాలను, పడిపోయిన బోర్డును అధికారులు వెంటనే పూర్తిగా తొలగించాలని స్థానికులు, వాహనదారులు గట్టిగా కోరుతున్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్: దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆందోళనలు మరియు ప్రజా డిమాండ్లు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

మన దేశం అత్యంత పవిత్రమైన పుణ్యభూమి, కర్మభూమి. మన సనాతన ధర్మ సంస్కృతిలో గోమాతకు దేవుళ్లతో సమానమైన అత్యున్నత స్థానం ఉంది. గోమాతలో ముప్పై ముక్కోటి దేవతలు కొలువై ఉన్నారని హిందూ సనాతన ధర్మం ప్రగాఢంగా విశ్వసిస్తుంది. అయితే, కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతను 'జాతీయ జంతువు'గా ప్రకటించాలని కోరుతూ దేశంలోని పలు రాష్ట్రాల్లో నిరసనలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇంతటి బలమైన ప్రజాభావన ఉన్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై తగిన నిర్ణయం తీసుకోవడంలో ఎందుకు వెనకాడాల్సి వస్తోంది అనే ప్రశ్న ఇప్పుడు సర్వత్రా తీవ్ర చర్చనీయాంశమైంది.

ప్రధాన డిమాండ్లు మరియు సమస్యలు:

జంతువుగా గుర్తింపు: గోమాతను దేశ జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ అనేక ప్రాంతాల్లో ప్రజలు, సనాతన ధర్మ వాదులు




ఆందోళనల బాట పట్టారు.గోవధ మరియు ఎగుమతుల నిషేధం: కొన్ని ప్రాంతాల్లో చాటుమాటుగా జరుగుతున్న గోవధను, అలాగే గోమాంస ఎగుమతులను (Exports) పూర్తిగా మరియు కఠినంగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

కల్తీ పాల నివారణ – "ఇంటింటికీ ఒక గోవు" నినాదం: నేడు మార్కెట్‌లో లభిస్తున్న కల్తీ పాలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. కేవలం వ్యాపార దృక్పథంతో ప్యాకెట్లలో అమ్ముతున్న పాలు కాకుండా, ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందించేందుకు "ఇంటింటికీ ఒక గోవు" అనే సముచిత నినాదాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకురావాలి.

ప్రభుత్వ ఆర్థిక సహాయం: పాడి గేదెల మాదిరిగానే గోవుల పెంపకానికి కూడా బ్యాంకు ద్వారా ప్రత్యేకంగా లోన్లు మంజూరు చేయాలి. దీనివల్ల ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పాలు లభించడంతో పాటు గోసంరక్షణ కూడా సాధ్యమవుతుంది.

సనాతన ధర్మాన్ని నినాదాలుగా చెప్పే నాయకులు ఇప్పటికైనా స్పందించి, గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ప్రజల నుంచి మరింత వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# మెట్ పల్లిలో ఘనంగా విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి శ్రీ కాది హనుమాన్ మందిరంలో విశ్వహిందూ పరిషత్ 62వ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సత్యానంద ఆశ్రమానికి చెందిన శ్రీ శ్రీ శ్రీ విశోఖ తీర్థ స్వామి హాజరైభక్తులు,కార్యకర్తలనుఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. "ధర్మో రక్షతి రక్షితః" అని పేర్కొన్నారు. మనం ధర్మాన్ని ఆచరిస్తే ఆ ధర్మమే మనలను రక్షిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.రాబోయే వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తి పాటలు, భజనలు నిర్వహించాలని, ఆధ్యాత్మికవాతావరణాన్నిపెంపొందించాలని కోరారు.



ఉత్సవాల్లో అశ్లీల పాటలకు తావు ఇవ్వకుండా భక్తి, సంప్రదాయాలకు పాధాన్యత ఇవ్వాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావాన్ని ప్రస్తావిస్తూ.. 1964లో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వితీయ సర్‌సంఘచాలక్ పరమ పూజనీయ శ్రీ మాధవరావు సదాశివరావు గోల్‌వల్కర్ (శ్రీ గురూజీ) ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ స్థాపించబడిందని తెలిపారు. హిందూ సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణ, హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం సంస్థ నిరంతరం పనిచేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గోనే భూమయ్య, విశ్వహిందూ





పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ శ్రీ మర్రి భాస్కర్, గుంటుక గంగాధర్, ముక్క నరేష్ కుమార్ తదితరులు


# చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

హైదరాబాద్గుండెసంబంధితసమస్యలతోబాధపడుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందిఅని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారుజగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక చికిత్స చేయించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వ సహకారంతో గుండె శస్త్రచికిత్సలు అందుబాటులోకి వస్తున్నాయి అని అన్నారు.

ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన కొనాపూర్ కి చెందిన పంగ విజయ్ కూతురుకు గుండె శస్త్రచికిత్సలు అవసరమవడంతో, వారికి ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించేందుకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రభుత్వ సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా ఎల్ఓసి అందజేశారు. తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన





గంగాదరీ సుమన్ కొడుకు గుండె శస్త్ర చికిత్స ఉండగా వారినీ పరామర్శించారు.

చిన్నారుల కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్ ) లో చిన్నారుల గుండె శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటైంది. లండన్‌కు చెందిన పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా. రమణ రావు ధన్నాపూనేని,ఆర్మ్ ఫోర్స్ వైద్యులు డా.నిఖిల్,డైరెక్టర్నిమ్స్డా.రాహుల్దేవరాజ్,డా.ప్రవీణ్ గార్ల సహకారంతో ఈ ప్రత్యేక శస్త్రచికిత్స కార్యక్రమం వారం పాటు కొనసాగుతోంది అని దాదాపు 25మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు వైద్య బృందం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.. చిన్న వయసులోనే గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడంతో పాటు, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం -- 2026కు ఎంపికైన రాయికల్ డా. పడాల తిరుపతికి ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కరీంనగర్‌లో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-- 2026కు ఎంపికైన కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు డా. పడాల తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యున్నత గౌరవాన్ని అందుకున్న తమ సహచర అధ్యాపకుడిని అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వృక్షశాస్త్ర విభాగాధిపతి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ తిరుకొవెల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని డా. పడాల తిరుపతిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒక అధ్యాపకుడి ప్రతిభకు, అంకితభావానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడం వ్యక్తిగత గౌరవమే కాకుండా కళాశాల మొత్తానికి గర్వకారణమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన డా. పడాల తిరుపతి సేవలు విద్యార్థులకు, సహచర అధ్యాపకులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

వైస్ ప్రిన్సిపాళ్లు నితిన్ పాఠక్, డా. రాజయ్య మాట్లాడుతూ బోధనను కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా, సేవగా భావించి పనిచేస్తున్న అధ్యాపకులకు ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. డా. పడాల తిరుపతి బోధనతో పాటు విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంలో చేస్తున్న కృషిని వారు అభినందించారు.



వృక్షశాస్త్ర విభాగాధిపతి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ తిరుకొవెల శ్రీనివాస్ మాట్లాడుతూ డా. పడాల తిరుపతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తూ, విద్యార్థి కేంద్రిత కార్యక్రమాలు, పరిశోధన, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఆయనకు లభించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం వృక్షశాస్త్ర విభాగానికి, ఎస్.ఆర్.ఆర్. కళాశాలకు ఎంతో గౌరవాన్ని తీసుకువచ్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డా. ఆర్. రాధాకృష్ణ, డా. ఎం.డి. తెహర్ హుస్సేన్, శ్రీమతి కె.కె. కళాజ్యోతి, డా. అందె బుంగ తిరుపతి, ఎం.డి. తాజుద్దీన్, శ్రీమతి స్వరూపారాణితో పాటు ఇతర విభాగాల అధ్యాపకులు పాల్గొని డా. పడాల తిరుపతికి అభినందనలు తెలిపారు. యూజీ, పీజీ విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన అధ్యాపకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డా. పడాల తిరుపతి మాట్లాడుతూ తనకు లభించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం తన ఒక్కరి విజయంగా భావించడం లేదని, తన సహచర అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు అందించిన ప్రోత్సాహం, సహకారం ఫలితంగానే ఈ గౌరవం లభించిందని






అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల విద్యా ప్రగతి, పరిశోధనా నైపుణ్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు సమాజ సేవ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

కార్యక్రమం సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు మాట్లాడుతూ "డా. పడాల తిరుపతి సాధించిన రాష్ట్రస్థాయి పురస్కారం ఎస్.ఆర్.ఆర్. కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచింది. ఆయన బోధనా నిబద్ధత, పరిశోధనా ఆసక్తి, విద్యార్థుల పట్ల చూపుతున్న ఆప్యాయత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు.

బోధనలో అంకితభావం... పరిశోధనలో ప్రతిభ... విద్యార్థుల అభివృద్ధిలో నిరంతర కృషి... రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో గౌరవం --- డా. పడాల తిరుపతి సాధనకు కళాశాల కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

## 913 ఆశా కార్యకర్తల పోస్టులు.. ఏ జిల్లాలో ఎన్నంటే?



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

భర్తీ వివరాలు మరియు జిల్లాల వారీగా ఖాళీలు:
టెన్త్ అర్హతతో 913 ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు జిల్లాల వారీగా ఖాళీల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:
అనకాపల్లి: 77.కర్నూలు: 65,తూర్పు గోదావరి: 44,అల్లూరి సీతారామరాజు మన్యం: 43,అన్నమయ్య: 41,కడప, ప్రకాశం: 38 చొప్పున,కృష్ణా: 37విశాఖపట్నం: 33చిత్తూరు, కోనసీమ: 33 చొప్పునపల్నాడు, విజయనగరం: 31 చొప్పున పోస్టులను భర్తీ చేయనున్నారు.

## మున్సిపాలిటీ అధికారుల పై ప్రజలు ఆగ్రహం



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

**ఘటన వివరాలు మరియు సమస్యలు:**
మాచర్ల పట్టణంలోని 12వ వార్డు పూర్ణ షెడ్డు బజార్‌లో కోతులతో యుద్ధం చేయాల్సి వస్తుంది. మున్సిపల్ ఆఫీసుకు సమీపంలో ఉన్న 12 వ వార్డులో నిద్ర లేవగానే కోతులు ఇళ్లలోకి చొరబడి తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తున్నాయి. కనీసం బయటికి వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని, దీనిపై వార్డు ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

**ప్రజల ఆందోళన మరియు డిమాండ్:**
చిన్నపిల్లలు సైతం బయటికి రావాలంటే భయంతో వణుకుతున్నారు.
దీనిపై మున్సిపల్ అధికారులు ఎప్పుడు స్పందిస్తారని వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీలో మరో 3 గంటల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

**వాతావరణ హెచ్చరికలు మరియు వివరాలు:**
గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరో మూడు గంటల్లో ఆయా ప్రాంతాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

**ప్రజలకు సూచనలు:**
గంటకు50నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.



ప్రజలు, రైతులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో -భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా తొలి తొలి జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ బీ ఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్క ర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం నిన్న అసెంబ్లీ ప్రాంగణంలో బి ఆర్ ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దురుసు ప్రవర్తన కు నిరసనగా రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేయడం జరిగింది అని దావా వసంత అన్నారు



## జగన్నాథ్ పూర్ గ్రామంలో నిత్యం మంచినీటి కష్టాలు..! స్పందించని సిబ్బంది విధులకు డుమ్మా -?






ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

గిరిజనులకు ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన అది గిరిజనులకు చేరేవరకు గ్రామపంచాయతీ సిబ్బంది అలసత్వం వల్ల గ్రామాలకు చేరే లేకపోతున్నాయి
అత్యవసర సమస్యలపై కూడా అధికార గ్రామ పాలన సిబ్బంది స్పందించడం లేదని ఆరోపణ జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ పంచాయతీ సెక్రటరీ అందుబాటులో లేకపోవడం గ్రామ సర్పంచ్ సమస్యలు పట్టించుకోకపోవడం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా శాశ్వత పరిష్కారం లేదని ప్రజల ఆవేదన.

ప్రభుత్వం నిధులు ఇస్తే... మా గ్రామానికి తాగునీరు ఎందుకు రావడం లేదు?పంచాయతీకి నిధులు వస్తున్నాయంటే తాగునీటి సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదు?

**అని గ్రామస్తుల వాదన.**
పెద్ద నీళ్ల బాయి ఉన్నా గ్రామస్తులకు సరైన నీటి సరఫరా లేదు.తరచూ మొరాయిస్తున్న మోటార్లు
వెంటనే కొత్త మోటార్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.
జగన్నాథ్ పూర్.గ్రామ ప్రజలు కోరుతున్నారు

## రాయికల్ మండల పట్టణ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను ఎంఎల్సీలను అక్రమంగా అసెంబ్లీ కు రానియ్యకుండా పోలీసు లను పెట్టి అక్రమంగా అడ్డుకున్న నేపథ్యం లో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునియ్యగ జగిత్యాల జిల్లా రాయికల్ పోలీసులు బీఆర్ఎస్ మండల మరియు



పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ , మండలడ పట్టణ కో అర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి, జకిలే టి హరీష్ రావు, మహేష్ గౌడ్ లను ముందస్తు అరెస్ట్ చేశారు..

## ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం బూటకమని ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని రాయికల్ కలగిరి గంగారెడ్డి ఆరోపణ

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

ప్రభుత్వ ఖర్చుతో ప్రజలకు సేవ చేసేందుకు ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కానీ ఆటు ప్రజావాణితో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ప్రజాదానాన్ని ఖర్చుపెట్టి ఏలాంటి పనులు చేయకుండా వినతి పత్రాలు తీసుకోవడం మాత్రం ముఖ్యమైనదని కానీ వాటి అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం మండల యంత్రాంగం అధికారులు ఎలాంటి పనులు చేయడం లేదని ప్రజల మధ్య పెట్టేందుకు ఇది ఒక నాటకం అని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కాలగిరి గంగారెడ్డి ఆరోపిస్తున్నారు మీరు గతంలో పల్లికొండ భీమయ్య వద్ద సర్వేనెంబర్ 10 75 / 9
లో గల 293 గజాల 11 పైసలు భూమి తీసుకున్నాను అట్టి భూమి అధికారుల ద్వారా కట్కం రాజేశం కు బినామీ బోగస్ పేపర్లతో అప్పటి తాసిల్దార్ రిజిస్ట్రేషన్ చేశాడని ఈ విషయంలో హైదరాబాద్ ప్రజావాణిలో కరీంనగర్ రాయికల్ జగిత్యాల్ ప్రజావాణిలో పలుమార్లు వినతిపత్రం ఇవ్వడం దానిపై ఎలాంటి యాక్షన్ తీసుకోవడం లేదు మరి ఎందుకు ఈ ప్రజావాణి ప్రజలకు



ప్రజావాణి ద్వారా వెంటనే పనులు జరుగుతాయని ప్రజావాణి కి వెళ్తే అక్కడ ఏళ్ల తరబడి తిరిగిన పనులు మాత్రం కావడం లేదు ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం ఇదేనా!!
ఇక ప్రజా ప్రతినిధుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ అధికారుల వాతీ పట్టు కోల్పోయినట్టు పూర్తిగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు వాస్తవానికి ప్రజలకు న్యాయం చేయాలి కానీ ఏళ్ల తరబడి ప్రజావాణిలో చుట్టు తిరగడమేనా ఇలా ఎంతోమంది పనులు కాక ప్రజావాణి ల వెంబటి తిరిగి వాళ్ల




చెప్పులు మాత్రమే అరుగుతున్నాయని కాలగిరి గంగారెడ్డి ఆరోపిస్తున్నారు
ఇప్పటికైనా ప్రజాప్రతినిదులు కల్పించుకొని ప్రభుత్వ యంత్రాంగాన్ని గాడిలో పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది సమస్యలు తీరాలంటే అధికారులు పనిచేయాలి కానీ అధికారులు పనిచేయకుండా ప్రజా ప్రతినిధి ఎన్ని చెప్పినా ఫలితం మాత్రమే శూన్యమే అని ఆరోపిస్తున్నారు

## జగిత్యాల కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్ గృహప్రవేశానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జగిత్యాల ఇందిరమ్మ కాలనీలో 14వ వార్డు కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం హాజరై బొల్లరపు స్వప్న గిరిధర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనగృహంలోకుటుంబసభ్యులుసుఖసంతోషాలతో ,ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.



ఈ సందర్భంగా ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, సొంతింటి కల నెరవేరడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో నూతన గృహాన్ని



నిర్మించుకుని గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కలెక్టరేట్ ఎదురుగా విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై నిర్లక్ష వైఖరిపై భారీ ధర్నా

**జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ఎదురుగా జరిగిన బిసి సంక్షేమ సంఘం మరియు బీసీ , ఏ స్సీ , ఎస్టీ , జేసీ ఆధ్వర్యంలో ....**

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జగిత్యాల బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జగిత్యాల కలెక్టరేట్లో ధర్నా ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అన్ని కాలేజీల విద్యార్థులతో కలిసి ధర్నా .... గత 5 సంవత్సరాల నుండి విద్యార్థుల చదువుల కొరకు ఇవ్వవలసిన ఫీజు రీఎంబర్స్ మెంట్ 14 వేల కోట్ల రూపాయల స్కాలర్?షిప్ లను వెంటనే విడుదల చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులతో కలిసి అన్ని కలెక్టరేట్లను ముట్టడించి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని హెచ్చరించిన బిసి సంఘాలు. గత 5 సంవత్సరాలుగా 30 లక్షల మంది బడుగు బలహీన పేద విద్యార్థులకు చెల్లించవలసిన 14 వేల కోట్ల ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం యొక్క అమౌంటును రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేయకపోవడంతో బీసీ విద్యార్థులు, తల్లిదండ్రులు చాలా మనోవేదనకు గురవుతున్నారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్,




డిగ్రీ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్, మూడు సంవత్సరాలు, ఐదు సంవత్సరాలు కంప్లీట్ చేసిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వక, టీసీ లు ఇవ్వక ఉన్నత చదువులు చదవక, ఉద్యోగాలు చేయలేక, విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మీరు అధికారంలోకి రాగానే ఫీజు రియంబర్స్మెంట్ పథకం బకాయిలను వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చి, బీసీల కోసం లక్ష కోట్లను కేటాయిస్తామని హామీ ఇచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఈ పేద విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ 14 వేల కోట్ల ఫీజులను విడుదల చేయకపోవడం చాలా శోచనీయం. రాబోయే రోజుల్లో మీరు విద్యార్థుల 14 వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులతో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని బిసి సంక్షేమ సంఘం హెచ్చరిస్తుంది.
ఈ రోజు 33 జిల్లాలలో ప్రతి జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈరోజు నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ లో రీఎంబర్స్ మెంట్ పథకం కొరకు బడ్జెట్ కేటాయించాలని హెచ్చరిస్తున్నాం.
ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బి.సి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు బందెల మల్లయ్య, బి.సి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బి.సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ లేక ఎడ్లబండితో చెత్త తరలింపు

**పంచాయతీ ఖాతాలో నిధులున్నా వినియోగానికి నోచుకోని వైనం.. వర్క్ ఐడీ లాక్ తో నిధుల విడుదలకు ఆటంకం ట్రాక్టర్ కు డీజిల్ ఇవ్వకపోవడంపై సర్పంచ్ వినూత్న నిరసన**

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

గ్రామ పంచాయతీ ఖాతాలో నిధులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొనడంతో నిర్మల్ జిల్లా భైంసా మండలం పెండపెల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.
చెత్త సేకరణకు వినియోగించే ట్రాక్టర్ కు డీజిల్ ఖర్చులు కూడా అందకపోవడంతో గ్రామ సర్పంచ్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న నిరసన చేపట్టారు. ట్రాక్టర్ కు బదులుగా ఎడ్లబండిపై చెత్తను తరలిస్తూ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.
పంచాయతీ ఖాతాలో సుమారు రూ.9.75 లక్షల నిధులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేని పరిస్థితి ఉందని పంచాయతీ కార్యదర్శి కవిత తెలిపారు. పీఎఫ్ఎంఎస్ నిధుల ద్వారా రూ.7 లక్షలు, గ్రామ పంచాయతీ నిధుల ద్వారా రూ.2.75 లక్షలు ఉన్నాయని, అయితే వర్క్ ఐడీ లాక్ కావడంతో చెక్ ద్వారా నిధులు డ్రా చేసి వినియోగించడం సాధ్యం కావడం లేదని



పేర్కొన్నారు.
నిధులు ఖాతాలో ఉండి కూడా డీజిల్ ఖర్చులు చెల్లించలేని పరిస్థితి రావడంపై సర్పంచ్ దేశెట్టి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త సేకరణ నిలిచిపోతే పారిశుధ్య సమస్య తీవ్రమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.
పంచాయతీకి నిధులు ఉన్నప్పటికీ వినియోగించుకునే అవకాశం లేకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందన్నారు. డీజిల్ ఖర్చులకు నిధులు విడుదల కాకపోతే ప్రతిరోజూ ఎడ్లబండిపైనే చెత్త తరలించి నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు.
వర్క్ ఐడీ లాక్ సమస్యను వెంటనే పరిష్కరించి నిధులు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, ట్రాక్టర్ కు డీజిల్ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.
ఈ నిరసనలో ఉప సర్పంచ్ జాదవ్ గంగాబాయి, జాదవ్ గంగాధర్, నర్సయ్య, ఏ. సాయన్న, సి. కిషన్, బి. రమేష్, బి. గణేష్, బి. గంగన్న, యు. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన...



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

మేడ్చల్ జిల్లా, కీసరలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు.బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కండిస్తూ నిరసన తెలిపారు.
తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సీనియర్ మెంబర్ మృదుస్వభావి అని అన్నారు. నీతి నిజాయితీ గలా సభాపతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధును వెంటనే సస్పెండ్ చేసి , బహిరంగంగా క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేసారు. కీసర డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మాలమహనడు జిల్లా అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిగడ్డ తండాలో SIR ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీఓ

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న (ఎస్ఆర్ఐ) ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను మంగళవారం నాడు మండల ఎంపీడీఓ జైరాం విజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్ ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్,తో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతున్న తీరును పరిశీలించి,అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మనిల, బిఎల్ఓ లు సరోజ,సరిత పాల్గొన్నారు. ఓటర్ల వివరాల పరిశీలన,నమోదు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అధికారులు సూచించారు.



# కల్వకుర్తి నియోజకవర్గ మరియు పరిసర ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## బిమట్టి వినాయకులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

రాబోయే వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (POP) విగ్రహాలు,హానికరమైన కెమికల్ రంగుల వల్ల మన చెరువులు,కుంటలు తీవ్రంగా కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మన సంప్రదాయం,మన ప్రకృతి రెండూ మట్టిలోనే ఉన్నాయి.పూర్వం నుండి మన పూర్వీకులు మట్టి విగ్రహాలనే పూజించేవారు.కాబట్టి స్వచ్ఛమైన మట్టి వినాయకులను పూజించి,నిమజ్జనం తర్వాత ఆ మట్టి తిరిగి ప్రకృతిలో కలిసేలా చేద్దాం.ఇది భక్తితో పాటు బాధ్యత కూడా అని సూచించారు.ఈ పండుగ వేళ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

# భూ సర్వే పారదర్శకంగా, లోపాలు, లేకుండా సాగాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం (సెప్టెంబర్ 08)మండలం ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని చెరువుముందు తండాలో కొనసాగుతున్న సమగ్ర భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా సర్వే బృందాలు నిర్వహిస్తున్న రోవర్ల వినియోగం, హద్దుల గుర్తింపు, డిజిటల్ మ్యాపింగ్ ప్రక్రియను ఆమె నిశితంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా కలెక్టర్ సరిహద్దు వివాదాలకు తావులేకుండా భూ యజమానుల సమక్షంలోనే ఖచ్చితమైన కొలతలు నిర్వహించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ రికార్డులను పక్కాగా, పారదర్శకంగా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, సర్వేయర్లు, జి.పి ఓ నర్మద, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ దగ్గరలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్ట్రాంగ్‌రూమ్ సీళ్లను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా కేటాయించిన విధులను సమయపాలనతో నిర్వహిస్తూ, గోడౌన్ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. గోడౌన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అన్ని నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు తెలిపారు.
ఈ తనిఖీలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్, సంబంధిత అధికారులు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణం కోసం 10 వేల ఆర్థిక సహాయం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

వెల్దండ మండల పరిధిలోని రాచుర్ గ్రామానికి చెందిన తెలగమళ్ళ అనిత రవికుమార్ కు మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి రామ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపి లు గోవర్ధన్,అనిల్ కుమార్,మాజీ ఎంపీటిసి గుత్తి వెంకటయ్య,మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,నాయకులు నిరంజన్,లింగం,ప్రభాకర్,రాజు,రాజేష్,వెంకటయ్య,అంజి మాస్టార్,ప్రవీణ్, గణేష్,నరేష్, రమేష్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రుణ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందేలా చర్యలు-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా







ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జిల్లా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను వంద శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బ్యాంకర్లను ఆదేశించారు. అర్హులైన రైతులు, విద్యార్థులు, యువత, మహిళా స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులకు రుణాలు సకాలంలో అందేలా బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.
మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో 202627 వార్షిక రుణ ప్రణాళిక, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు, ప్రాధాన్యతా రంగాలకు ఆర్థిక సహాయం, సామాజిక భద్రతా పథకాల అమలుపై కలెక్టర్ సమీక్షించారు.
202627 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని బ్యాంకులకు రూ.7,952.87 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించగా ఇప్పటివరకు రూ.2,331.18 కోట్లు (29.31 శాతం) సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాధాన్యతా రంగాలకు నిర్దేశించిన రూ.6,661.73 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,847.71 కోట్లు (27.74 శాతం) సాధించారని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు.
విద్యా రుణాల మంజూరు తక్కువగా ఉందని పేర్కొన్న కలెక్టర్, అర్హులైన విద్యార్థులకు అధిక సంఖ్యలో రుణాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో బ్యాంకు ఖాతాలు లేని ప్రతి ఒక్కరికీ సెప్టెంబర్‌లోగా ఖాతాలు తెరవాలని సూచించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, కాస్మోటిక్ ఛార్జీల జమ కోసం లక్ష్యంగా పెట్టుకున్న 3,500 ఖాతాల్లో ఇప్పటికే 1,022 కొత్త ఖాతాలు ప్రారంభించినట్లు తెలిపారు.
పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ తదితర పథకాల అమలును కలెక్టర్ సమీక్షించారు. రుణ లక్ష్యాల సాధనకు జిల్లా పరిశ్రమల శాఖ బ్యాంకర్లతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ, పీఎం స్వనిధి రుణాల్లో ఎన్‌పీఏలను తగ్గించేందుకు మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించాలని ఎల్‌డీఎంను సూచించారు. మొండి బకాయిల వసూళ్లకు సీబీఆర్ఎం బృందాల సేవలను వినియోగించుకోవాలని, అన్ని బ్యాంకులను సమన్వయం చేస్తూ మెరుగైన పనితీరు సాధించాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ లక్ష్యాలను పూర్తి చేయడంతోపాటు డిజిటల్ ఎంసీపీ సమస్యలను పరిష్కరించాలని పీడీ డీఆర్‌డీఏకు సూచించారు.
విజయ డెయిరీతో టైఅప్ ద్వారా రైతులకు పాడి పశువుల కొనుగోలుకు రుణాలు అందించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. పాడి పశువులకు అవసరమైన ఆరోగ్య ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని జిల్లా పశువైద్యాధికారిని ఆదేశించారు. డెయిరీ యూనిట్లకు బ్యాంకులు అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని కోరారు.
రైస్ మిల్లుల ఫైనాన్స్‌కు అవసరమైన ఎన్‌ఓసీలు, బ్యాంకు గ్యారెంటీల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత శాఖలు బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.
పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై వంటి సామాజిక భద్రతా పథకాల కింద మరణించిన లబ్ధిదారుల కుటుంబాలకు అందిన క్లెయిమ్‌లను విజయగాథలుగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం జిల్లాలోని క్రెడిట్ పోర్ట్‌ఫోలియోపై ఎలా ఉండొచ్చో అంచనా వేసి నివేదిక అందించాలని ఎల్‌డీఎంను ఆదేశించారు.
ఈ సమావేశంలో ఎల్‌డీఎం బి. రామ్‌గోపాల్, ఆర్‌బీఐ ఏజీఎం, ఎల్‌బీఓ ఎస్. రాములు, పీడీ డీఆర్‌డీఏ విజయలక్ష్మి, ఆర్ఎం నవీన్ పురం, సీఎం క్రెడిట్ ఆర్‌బీఓ ఆదిలాబాద్ పియూష్, వివిధ బ్యాంకుల అధికారులు, నాబార్డ్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన పథకం అమలు, మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫారాల పంపిణీని, పాఠ్యపుస్తకాలను సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు.
విద్యార్థులతో మాట్లాడి వారి చదువు సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన పెంపొందించేందుకు మెలకువలతో విద్యాబోధన అవసరమని అన్నారు. పాఠ్యపుస్తకాల్లోని అంశాలను బట్టీ పట్టించడం కాకుండా, నిత్యజీవిత ఉదాహరణలతో, కథలు, ఆటలతో బోధించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా, పరిశుభ్రంగా ఉండాలని, ప్రతి



విద్యార్థికి పోషకాహారం అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులలో అవగాహన కల్పించాలని ఎం ఈ ఓ కి సూచించారు.
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారుల హాజరు, పోషకాహార నిల్వలు, నాణ్యత, మధ్యాహ్న భోజనం మరియు బాలామృతం పంపిణీ



తీరు,పాఠశాల, అంగన్ వాడీ రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, త్రాగునీటి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయి నుండే పిల్లలకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందాలని, అంగన్ వాడీ, ప్రాథమిక పాఠశాల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తక్కువ బరువు గల చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.
ఈ తనిఖీలో స్థానిక తహశీల్దార్ వివేక్, మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల అభ్యంతరాలను, ఆన్ లైన్ విధానాన్ని

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని ఓటర్ల అభ్యంతరాల ఫారాలను సిబ్బంది చేత బి.ఎల్.ఓ లాగిన్ లో ఆన్ లైన్ లో నమోదు చేయించారు. ఆన్ లైన్ లో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఓటర్ల దరఖాస్తులను పరిశీలించి వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఓటర్లు తమ పేర్ల నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించి అందజేసిన అభ్యంతరాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ అనేది పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా జరగాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించి,సకాలంలో పరిష్కరించాలన్నారు.ఎవరి పేరు అనర్హంగా తొలగించబడకుండా, అర్హుల పేర్లు తప్పనిసరిగా చేర్చేలా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో



కేసముద్రం, తహశీల్దార్ వివేక్ ఎం.పి.డి. ఓ అఫ్సర్ పాషా, బి.ఎల్.ఓ, జి. పి.ఓ లు పాల్గొన్నారు.

# రక్తక్యాన్సర్‌తో పోరాడుతున్న పేద కార్మికుడు:'మా ఇల్లు నిలబడాలంటే... మీ సాయం కావాలి!'

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

రూ.50లక్షలుఉంటేనే ప్రాణం దక్కితీరుతుందంటున్న వైద్యులు ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు, దాతలకు కన్నీటి వేడుకోలుఎల్లారెడ్డిపేట (అల్మాస్ పూర్):
"రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబంపై విధి వజ్రాయుధమై పడింది. రోజూ సెంట్రింగ్ పనికి వెళ్తేనే గడిచే ఆ ఇంట్లో, ఊహించని రోగం మృత్యువై ముంగిట నిలిచింది."రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకుడు పెంటయ్య తీవ్ర రక్తక్యాన్సర్ భారినపడి చావుబతుకుల మధ్య పోరాడుతున్నాడు. సెంటరింగ్ పని చేస్తూ భార్య, ఇద్దరు చిన్న పిల్లలను పోషించుకుంటున్న కుటుంబం పెంటయ్యకు ఇటీవల తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా రక్తక్యాన్సర్ అని తేలింది.
చిన్న వయసులోనే భర్తకు ఇటువంటి మహమ్మారి సోకడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతికి గురైంది. వైద్యులు చికిత్స నిమిత్తం సుమారు రూ. 50 లక్షల



వరకు ఖర్చవుతుందని చెప్పడంతో, అంత మొత్తాన్ని సమకూర్చుకోలేక ఆ పేద కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. కన్నీరుమున్నీరవుతున్న భార్యాపిల్లలు:ఇంట్లో సంపాదించే ఏకైక ఆధారం కాస్తా మంచాన పడటంతో, ఇద్దరు చిన్న పిల్లలను పట్టుకుని ఆయన భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. "నా భర్తను కాపాడుకోవడానికి మా దగ్గర ఎలాంటి ఆస్తులు లేవు... దాతలు, దయతో హృదయులు స్పందించి మాకు ఆపన్నహస్తం అందించాలి" అని వేడుకుంటోంది.
-ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి:
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరియు జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, ప్రభుత్వపరంగా అత్యవసర వైద్య సహాయం అందించాలని, అలాగే నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు.సహాయం చేయాలనుకునే దాతలకు వివరాలు:కష్టాల్లో ఉన్న ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి, ఆర్థికంగా చేయూతనివ్వాలనుకునే దాతలు క్రింది ఫోన్ నంబర్‌ను సంప్రదించాల్సిందిగా ప్రార్థన. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్ :1,బండ రవి 9989298983
2: అల్మా స్ పూర్ ఉప సర్పంచ్ కోర్రి అనిల్ కుమార్ 7702115954
3:బడే రమేష్ 9010083040

## జర్నలిస్టులపై అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలి.ఆలూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు.

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

ఆలూరు నిజాలను నిర్భయంగా వార్తల రూపంలో వెలికితీసే జర్నలిస్టులపై అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయించడాన్ని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే ) ఆలూరు తాలూకా కమిటీ తీవ్రంగా ఖండించింది. శనివారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో గౌరవ తహశీల్దార్ శోభా సువర్ణమ్మకు ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఈ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ కుమారులు తమ రాజకీయ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ నంద్యాలకు చెందిన ఐ-న్యూస్ రిపోర్టర్లు సురేష్, నాగ చంద్రలపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయించడం దారుణమన్నారు. అంతేకాకుండా స్టాఫ్ రిపోర్టర్ బసవరాజును కూడా బెదిరింపులకు గురిచేయడం జర్నలిజంపై దాడి చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం జర్నలిస్ట్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెబుతున్న తరుణంలో ఇటువంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు. ఐ-న్యూస్‌లో ప్రసారమైన వార్తలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టప్రకారం ఖండన ప్రకటన విడుదల చేయవచ్చని, లేదా పరువు నష్టం దావా వేసి న్యాయస్థానాల ద్వారా చూసుకోవచ్చని హితవు పలికారు. అలా కాకుండా పోలీసులను ఉపయోగించి అక్రమంగా అరెస్టులు చేయడం భావవ్యక్తీకరణ స్వేచ్ఛను అణచివేయడమే అవుతుందని స్పష్టం చేశారు.

మాన్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర డిజిపి వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని, అరెస్ట్ చేసిన ఐ-న్యూస్



జర్నలిస్టులను బేషరతుగా విడుదల చేయాలని, వారిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే. ఆలూరు తాలూకా కమిటీ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆలూరు తాలూకా కమిటీ నాయకులు, వివిధ విలేకరులు మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె హెచ్-143 తొర్రూరు మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026



టియుడబ్ల్యుజె హెచ్-143 తొర్రూరు మండల నూతన కమిటీని మంగళవారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర యూనియన్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల కృష్ణారెడ్డి సారథ్యంలో, జిల్లా కన్వీనర్ గుట్టన్న, కో-కన్వీనర్ శేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా ఆకుతోట యాకన్న (ఆర్‌టీవీ), ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల మహేష్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా చెడపాక పోల్ రాజు (నమస్తే తెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాధు సుమన్, మియాపురం రమాకాంత్ లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆకుతోట యాకన్న మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని తెలిపారు. నూతన కమిటీకి సహకరిస్తూ జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నారాయణ రాజు, వినోద్ రెడ్డి, సదాశివరావు, శ్రీధర్, రాంబాబు, విక్రమ్, పూర్ణచందర్, రాయశెట్టి ఉపేందర్, రాజేందర్, ఎల్పుకొండ రమేష్, శివ, నాగరాజు, మనోహర్ స్వామి, దేవేందర్, దిలీప్, రవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అడిగితే అక్రమ అరెస్టులా?

**మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి....**
**అక్రమంగా అరెస్టు చేసిన ఎం.ఎల్. సిలను భేషరతుగా విడుదల చేయాలి. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.**

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

అసెంబ్లీ సాక్షిగా నిన్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ అని ప్రజాస్వామ్యంలో చీకటిరోజు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

అక్రమంగా అరెస్టు చేసిన ఎం.ఎల్. సిలు తాత మధు ని,నవీన్ రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి మహిళల చేత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడాలని మహిళల చేత వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు,13డిక్లరేషన్లు,420 హామీలు 100



రోజులలో అమలు చేస్తామని మాట తప్పినందుకు నల్ల దుస్తులతో నిరసన వ్యక్తం చేయడానికి అసెంబ్లీకి వెళుతున్న ఎమ్మెల్యేలపై,మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డి పై దాడి చేసి గాయపరచడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని దుయ్యబట్టారు.జ్యాంగం పుస్తానికాన్ని చేతపట్టుకొని రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీ పార్లమెంట్లో నిరసన తెలియజేయవచ్చు కానీ మేము చేస్తే తప్పా అని నిలదీశారు.

ఎమ్మెల్యేలను సభలోకి రానీయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

ప్రతిపక్షం సభలో ప్రభుత్వ బండారం బయట పెడుతుందని జడిసి సభ బయటనే అడ్డుకోవడం ఈ ప్రభుత్వానికి చెల్లిందని అన్నారు.మహిళా ఎమ్మెల్యేలను,రెండు సార్లు మంత్రులుగా చేసిన అనుభవం ఉన్నా అవమానించిన తీరు దుశ్శాసన పర్వాన్ని తలపిస్తోందని వెంటనే రేవంత్ ప్రభుత్వం మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఇంతియాజ్ ఇసాక్ మాట్లాడుతూ.

నిత్యం మహిళా పక్షపాతి అని చెప్పుకునే రేవంత్ మహిళల ఉసురు తగిలి పతనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

ప్రజల నుండి నిరసన వస్తున్న నిరసనలు తట్టుకోలేక రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య ఖూనికి పాల్పడుతున్నారని మండిపడ్డారు.

క్షమాపణ చెప్పే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## దళిత స్పీకర్ పై అసభ్యకర మాటలు సరికాదు



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు మధు,నవీన్ రెడ్డి అసభ్యకర మాటలు సరికాదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ తాలూక అధ్యక్షులు చింతల రాజగోపాల్ అన్నాడు.ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దళితుడిని స్పీకర్ చేస్తే బిఆర్ఎస్ నేతలు ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని అన్నారు.స్పీకర్ పై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడే అని అన్నారు.దళితుల పట్ల బిఆర్ఎస్ నేతలు బుద్ధి మార్చుకోవాలన్నారు.కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పొలమూరి రాజు, బాల్మురు మండల నేత వెంకటయ్య పాల్గొన్నారు.

## నీట్ సీటు సాధించిన యువరాజు కు సన్మానం

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామానికి చెందిన గట్టు రమేష్ కుమారుడు యువరాజు నీట్ ఫలితాలలో 397 మార్కులు సాధించి సంగారెడ్డి లో ఎం. ఎన్. ఆర్ కాలేజ్ నందు ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా మోజెర్ల అంబేద్కర్ యువకులు,కాలనీవాసులు యువరాజ్ ను శాలువలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.

కాలనీ పెద్దలు మాట్లాడుతూ యువరాజ్ తల్లిదండ్రులు కష్టపడి పని చేసి యువరాజు ను ఉన్నతంగా చదివించారని తెలిపారు.

యువత లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని యువరాజ్ నిరూపించారని అన్నారు.

నీట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించడం గ్రామానికి ఎంతో గర్వకారణమని, గ్రామ విద్యార్థులు యువరాజ్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యలో రాణించాలని తెలిపారు.యువరాజ్ వైద్య విద్యలో రాణించి సమాజంలోని పేదలకు సేవ చేయాలని,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి



కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అంబేద్కర్ ఆశయాలైన విద్య, అభివృద్ధి, సమానత్వం దిశగా యువత ముందుకు సాగాలని అన్నారు.ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలను అంబేద్కర్ యూత్ నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు గట్టు సతీష్, గట్టువరలక్ష్మి, గట్టు నాగమనెమ్మ , గ్రామ మాజీ సర్పంచ్ గట్టు మన్యం, కాలనీ పెద్దలు గట్టు నారాయణ, గట్టు దయాకర్, గట్టు పెంటన్న,గట్టు కృష్ణయ్య, యువకులు గట్టు నారాయణ, గట్టుచిన్నయ్య, జనంపల్లి మన్యం, గట్టు కళ్యాణ్ బాబు,గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాదును విజయవంతం చేయండి

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

టిజిఇజెఎసిపిలుపుమేరకుఎల్లారెడ్డిపేటమండలం లో చలో హైదరాబాదును జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ సాధనకై సెప్టెంబర్ 10న తలపెట్టిన చలో హైదరాబాదును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారము నేతలు పోస్టర్ను ఎల్లారెడ్డిపేట మండల తాసిల్దార్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మండలం నుండి ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే వివిధ దశల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పిఆర్సి పెండింగ్,డి.ఏ ల



చెల్లింపు ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిష్కారం ఆరోగ్య పథకం అమలు తదితర సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం. సెప్టెంబరు 10న 'హైదరాబాదులో కదం తొక్కుదాం 'అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్వాడి గంగరాజు, అవురం సుధాకర్ రెడ్డి, లాల శ్రీనివాసు, కదిరి శ్రీనివాస్ , ఎండి ఇబ్రహీం, ఈ అశోక్ , బావికాడి రామచంద్రం, కాంభోజ సతీష్, జీ శ్రీనివాసు, కొప్పుల లక్ష్మణ్, బంటు బాలకిషన్, బట్టారి సంపత్ కుమార్, ఎలగందుల ఆంజనేయులు, బాధ వేణి గోపి, ఎంపీడీవో సిబ్బంది మరియు ఎమ్మార్వో సిబ్బంది, భాగస్వామ్య సంఘాల నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పి.ఆర్. సి కమీషన్ ను నియమించి వెంటనే ఐ .ఆర్ ను ప్రకటించాలి..సి.పి.ఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) జగ్గయ్యపేట మండల శాఖ సభ్యత క్యాంపెయిన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రాజేంద్ర, జె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది ఈ క్యాంపైన్లో భాగంగా మండలంలోని పోచంపల్లి,బండిపాలెం, గౌరవరం, చిల్లకల్లు, తొర్రగుంట పాలెం పట్టణంలోని బాలికల ,బాలుర ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ నిర్వహించి అత్యధిక సభ్యత్వాలతో ఘనంగా ముగించడం జరిగింది.

ఈ క్యాంపై లో పాల్గొన్న ఎస్ టి యు ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు టీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి పిఆర్సి కమిషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపటం, పెండింగ్లో ఉన్న రెండు డి ఏ ల విడుదల చేయటం, సరెండర్ లీవులు కొంతమేర చెల్లింపులకు ఆమోదం తెలపటం, గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం పెన్షన్ తిరిగి పునరుద్దరించడం, ఈ హెచ్ ఎస్ స్కీం సంబంధించి ప్రభుత్వ చెల్లింపులు ఎప్పటికప్పుడు ట్రస్ట్ కు చెల్లించేలా చూడడం, తదితర నిర్ణయాలు హర్షనీయమని ఆయన ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షల ఉద్యోగులకు గుదిబండలా మారిన సిపిఎస్ విధానం కూడా అతి త్వరలో రద్దుచేసి అందరికీ ఆమోదం యోగ్యమైన పెన్షన్ను వారు అందించాలని అలాగే అతి త్వరలో పిఆర్సి కమిషన్ను నియమించి 30% ఐ .ఆర్ ను తప్పక ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇన్సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్షను రద్దు చేయాలని లేదా అర్హత మార్కులు తగ్గిస్తూ పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కే రామాంజనేయులు జిల్లా కౌన్సిలర్ సిహెచ్ శ్రీనివాసరావు,సయ్యద్ రఫీ,మండల కార్యదర్శి జాన్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ పిలుపు




ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

నెల్లూరులో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మి నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుండి 12 వ తేదీ వరకూ మూడు రోజులపాటు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తేదీ ఉదయం మార్క్సిస్టు తత్వశాస్త్రం అంటే ఏమిటి అనే అంశంపై చలసాని రామారావు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం రాజకీయ అర్థశాస్త్రం అంటే ఏమిటి అనే అంశంపై రాధా కృష్ణమూర్తి, సాయంత్రం 4.30 గంటలకు కులం..వర్గం, వర్గ పోరాటాలు సామాజిక న్యాయం అనే అంశంపై కే. రాజశేఖర్ ప్రసంగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 11వ తేదీన ఉదయం భారతదేశ చరిత్ర- సంస్కృతి, నేటి పాలకుల వక్రీకరణ, భారతదేశ కార్మికకమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర ను డీ. సోమసుందర్, ఆర్. రవీంద్రనాద్ లు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

మధ్యాహ్నం 2.30 గంటలకు విప్లవ పార్టీ నిర్మాణ ఆవశ్యకత, కార్మిక రంగంలో పార్టీ నిర్మాణం ఎలా అనే అంశంపై జీవీఎస్. సత్యనారాయణ మూర్తి, సాయంత్రం అసంఘటిత రంగ సమస్యలు, సామాజిక భద్రత చట్టాలు- వాటి అమలు తీరుతన్నులు అంశంపై ఎస్. వెంకట సుబ్బయ్య అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు వాటి అమలు, ఏఐటీయూసీ సంఘాల నిర్మాణం మన కర్తవ్యం అంశాలపై ఎల్. నాగ సుబ్బారెడ్డి, 12వ తేదీ ఉదయం 9.30 గంటలకు కార్మిక చట్టాల రద్దు లేబర్ కోడ్ అమలు, కార్మికుల సామాజిక భద్రతా ఆవశ్యకత పై బీవీవీ. కొండల్ రావు, 11.30 గంటలకు నేటి జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, మన కర్తవ్యాలు అనే అంశంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, మధ్యాహ్నం కార్మిక సమస్యలు, న్యాయపోరాటాలు.. పరిష్కార మార్గాలు అనే అంశంపై జే. రాజా రెడ్డి, సాయంత్రం నేటి పరిస్థితులలో బలమైన కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నిర్మాణం - పని విధానం -భవిష్యత్తు కార్యక్రమాలపై వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు చర్చలతో రాజకీయ శిక్షణా తరగతులు ముగిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయ, సామాజిక అవగాహనను పెంపొందించుకునేందుకు తప్పనిసరిగా శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సీవీఆర్. కుమార్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక. మట్టి. తరలిస్తే కఠిన చర్యలు తప్పవుమాసాయిపేట్ ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి తెలిపారు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

మాసాయిపేట మండల కేంద్రంలో అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న నాలుగు నెలల క్రితం ఆర్ ఐ దన్ సింగ్ టిప్పలను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు .ఇట్టి ఇసుకను మంగళవారం మధ్యాహ్నం వేలం నిర్వహించగా మాసాయిపేట్ సర్పంచ్ కృష్ణారెడ్డి పోచమ్మ అమ్మవారి ఆలయం నిర్మించడానికి కావాలని 30. వెయ్యిల రూపాయలకు ఇసుకను దక్కించుకున్నట్లు. ఎమ్మార్వో జ్ఞాన



జ్యోతి తెలిపారు అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వేల్పూర్: ఎస్ఐఆర్ ప్రక్రియపై పరిశీలన

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

వేల్పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎస్ ఐ ఆర్ విచారణలో ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాను అధికారులు పరిశీలించారు. ఓటర్ల సమక్షంలో జాబితాలోని తప్పొప్పులను తనిఖీ చేశారు. తప్పుడు ఓట్లు, ఒకే వ్యక్తి రెండు వేరువేరు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉంటే ఒకచోట మాత్రమే ఉంచి ఒకటి తొలగించడం. తప్పుడు సవరణ ఓటర్ కార్డులో పేరు వయస్సు తండ్రి పేరు లేదా అడ్రస్ తప్పుగా ఉంటే వాటిని మార్చడం. ఓటర్ జాబితాలో వివరాలు తప్పుగా ఉన్నవారు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి సవరణ చేసుకోవాలని అధికారులు సూచించారు. జిపిఓ గంగాధర్, కిషన్



గౌడ్, సూపర్వైజర్ మహేష్, బిఎల్ఓ లు రూపాలత, ఇంద్ర వీణ, మంజుల పాల్గొన్నారు.

## దళిత నేత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్సీ మధు వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం.... వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ద్యారపోగు వెంకటేష్



త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఉద్దేశించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.

ఇది ఒక వ్యక్తిని అవమానించడం కాదు.. రాజ్యాంగ పదవిని, శాసనసభ గౌరవాన్ని అవమానించడమే. ఎమ్మెల్సీ స్థాయిలో ఉన్న వ్యక్తి ఇంత దిగజారి మాట్లాడటం సిగ్గుచేటు. ఈ ఘటనతో దళితుల పట్ల బిఆర్ఎస్ నాయకుల వైఖరి మరోసారి బట్టబయలైంది. దళిత నాయకులను గౌరవిస్తున్నామని చెప్పడం కాదు. రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న దళిత నాయకుల గౌరవాన్ని కాపాడే సంస్కారం చేతల్లో చూపించాలని డిమాండ్ చేస్తున్నాను. బిఆర్ఎస్ఎమ్మెల్సీ తాతా మధు పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. రాజకీయ హోదాను అడ్డుపెట్టుకుని ఇలాంటి అనుచిత ప్రవర్తనను ఉపేక్షిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు తప్పుడు సంకేతం వెళ్తుంది.

రాజ్యాంగ పదవులను అవమానించే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించకూడదు. తాతా మధుపై కఠిన చర్యలు తీసుకుని స్పీకర్ గౌరవాన్ని, శాసనసభ గౌరవాన్ని కాపాడాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ డిమాండ్ చేశారు.

## బతికేపల్లి పద్మశాలి సంఘం నూతన పాలకవర్గాన్ని అభినందించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికెపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బింగి తిరుపతి, వారి పాలకవర్గ సభ్యులు మంగళవారం మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి, కార్యవర్గానికి కొప్పుల ఈశ్వర్ శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.

సంఘ అభివృద్ధితో పాటు సమాజ సంక్షేమానికి నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి తిరుపతితో పాటు ప్రధాన కార్యదర్శి స్వర్గం సత్తయ్య, ఉపాధ్యక్షులు కోమకుల రమేష్, కోశాధికారి నల్ల మహేష్, పెంట రామకృష్ణ, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అందె వేంకటేషం, సర్పంచ్ ముంజ మహేశ్వరి - మధూకర్, కమటం రాయమల్లు, జుంజురు రాయమల్లు, వేముల శ్రీనివాస్, మడిగెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి డి ఎన్ ఆర్ ఆర్థిక చేయూత..

త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026



ఊర్కొండ మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన కానుగుల అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి (డి ఎన్ ఆర్) మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/-అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పపహాడ్ గ్రామ ఇందిరమ్మ కమిటి సభ్యులు సల్వాది నాగరాజు,వార్డు మెంబర్ పాల లలితా యాదయ్య,మాజీ వార్డు సభ్యులు గోరటి చంద్రశేఖర్ గారు, యువజన కాంగ్రెస్ నాయకులు జెట్టిహరికృష్ణ,గ్రామస్తులు మాదారం శ్రీశైలం,కొమ్మగోని శ్రీశైలం,నూనె శేఖర్,నూనె నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కర్ణాకర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన కావలి కర్ణాకర్ ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ కావడంతో వనపర్తి పట్టణంలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి కర్ణాకర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా కర్ణాకర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి రెడ్డి , మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. కర్ణాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చికిత్స విషయంలో అన్ని విధాలా అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు వాకిటి శ్రీధర్, పలస రమేష్ గౌడ్, గంధం పరంజ్యోతి, ప్రేమ్‌నాథ్ రెడ్డి, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, మంద రాము, మునికుమార్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, చిన్నగుంటపల్లి గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గాజుల అభినవ్ రాజు మృతి చాలా బాధాకరం.

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.**
**-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్.**

త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026



దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు తమ్ముడు గాజుల రాజేష్ కుమారుడు గాజుల అభినవ్ రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చాలా బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో గాజుల అభినవ్ రాజు మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... చిన్న వయసులోనే గాజుల అభినవ్ రాజు మృతి చెందడం ఎంతో విషాదకరమని అన్నారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు, ఆత్మీయులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ తరఫున, తన తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్ పొట్ట మధు,జనీబాబ,సత్తార్,తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలిపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలిమెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026





పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కోరారు.

మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ),మెదక్ జిల్లా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని కోరుతూ గోడపత్రికలను అదనపు కలెక్టర్ , నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారినీ మాధురి,హౌసింగ్ పీడీ మాణిక్యం, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామచంద్ర రాజు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా లో భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం...

**గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్..**

త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026



జగిత్యాల జిల్లలో పోలీసు శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మండపం నకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని ,ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. అందుకొరకు http: / / policeportal.tspolice.gov .in అనే site నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.

వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే వారికి జగిత్యాల జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి

1. భద్రత, బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం. గణేష్ మండప నిర్వాహకులు పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని పోలీసు వారికి సహకరించాలి.
2. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
3. మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత శాఖల అనుమతి, విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.
4. మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే, ప్రతి మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
5. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి.
6. గణేష్ మండపంలో 24 గంటలు 4గురు వాలంటరీ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.
7. గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
8. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తతో, fire eltinguisher డ్రమ్ముల్లో నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకోవాలి.
9. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటరీలను నియమించాలి.
10. మండపాల్లో ,శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.
11. విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి
12. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
13. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం.
14. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం.
15. మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.
16. మండపాల వద్ద నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు నిర్వహించేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలి. తద్వారా మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా పోలీస్ శాఖ చూసుకోవడం జరుగుతుంది.
17. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.
18. మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.
19. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున, నిమజ్జనం రోజున నిర్వాహకులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలిగించకుండా శోభాయాత్రను నిర్వహించుకోవాలి.
20. గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.
21. శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు.
22. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం.
23. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.
24. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ గణేష్ మండపల వద్ద, శోభాయాత్రలో మహిళలకు, పిల్లలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.
25. గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలి.
26. మద్యం సేవించి శోభాయాత్రలో ఎట్టి పరిస్థితిలో పాల్గొనరాదు.
27. గణేష్ మండపాలో పాయింట్ బుక్స్ ను ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాల్లో పోలీస్ శాఖ వారు మండపాలను పర్యవేక్షిస్తారు వారికి సహకరించాలి.
28. పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరారు.

## పడగల్ హైస్కూల్ విద్యార్థులకు టీ షర్ట్స్ డొనేట్ చేసిన జిపిపాలకవర్గం







త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని రేపటినుండి జరగనున్న మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్న పడగల్ హై స్కూల్ విద్యార్థులకు 40000 రూపాయలతో విద్యార్థులకు టీ షర్ట్స్ డొనేట్ చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గం. విద్యార్థులందరిలో సమానత్వం క్రమశిక్షణ పెంపొందించడానికి క్రీడాల్లో చాలా చక్కగా రాణించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మరియు పాఠశాల విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పెట్టుకోవడానికి బ్యాగు, బూట్లు పంపిణీ చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేసులు ఎత్తివేయాలివిజయవాడలో కాంగ్రెస్ నిరసన.. డా. షేక్ మహబూబ్ వలి డిమాండ్

త్రినెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026





లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ రాష్ట్రంలో నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి పాల్గొని రాహుల్ గాంధీపై పెట్టినకేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి సీనియర్ నాయకులతో పాటు పలువురు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం ,సెప్టెంబర్,09, 2026

www.trinetnews.com

# తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై కాంగ్రెస్ నాయకుల దాడి యత్నాన్ని ఖండిస్తూ పోలీసులకు ఫిర్యాదు.

**చింతపల్లి మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి.**



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ఫామ్‌హౌస్ పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత దాడులకు పాల్పడటం,మాజీ ముఖ్యమంత్రి నివాసంపై దాడికి ప్రయత్నించడం పూర్తిగా అప్రజాస్వామికమని ఆయన అన్నారు.ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలికి, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ప్రజాస్వామ్యంలో శాంతియుతంగారాజకీయాలు చేయాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి దాడులకు పాల్పడినా పార్టీ తరఫున చట్టపరంగా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.కేసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు కె.శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,ధేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,సిమర్ల శ్రీను యాదవ్,దండేటికార్ ప్రసాద్,దాస్ నాయక్, వింజమూరి అబ్బయ్య,నల్ల శంకర్,చందర్ నాయక్,ధన్ రాజ్,ఆరెకంటి జంగయ్య, వింజమూరి లక్ష్మయ్య,వింజమూరి కళ్యాణ్, నర్సింహా, వింజమూరి శంకర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఎస్సై యాప్రక్రియలో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లపై పకడ్బందీగా విచారణ చేపట్టాలిజగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్






ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్ (అనొమాలీస్ ), నో మ్యాపింగ్ ఓటర్ల కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పకడ్బందీగా హియరింగ్ నిర్వహించాలనిజగిత్యాల జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు.

జిల్లాలో సర్ ప్రక్రియ నిర్వహణపై సంబంధిత ఈరో లు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన సందర్భంగా గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ కేసులను పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

నోటీసులు జారీ చేసిన అనంతరం ప్రతి కేసుకు సంబంధించి నిర్దేశిత విధివిధానాల ప్రకారం హియరింగ్ నిర్వహించాలని, హియరింగ్ సమయంలో ఓటర్లు సమర్పించే ఆధారాలు, వివరాలను సమగ్రంగా పరిశీలించి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగించబడకుండా, అదే సమయంలో అర్హత లేని లేదా తప్పులున్న నమోదులు కొనసాగకుండా చట్టబద్ధమైన విధానంలో పూర్తి పారదర్శకతతో SI= ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు.

సర్ ప్రక్రియలో ప్రతి దశను పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు, నోటీసుల జారీ, హియరింగ్స్ నిర్వహణ, ఓటర్లు సమర్పించిన ఆధారాల పరిశీలన, తీసుకున్న నిర్ణయాలు తదితర వివరాలను నిర్దేశిత విధానం ప్రకారం నమోదు చేయాలని ఈరో లు, ఎరో లకు సూచించారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి కేసును జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో సర్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎన్నికల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, మత సామరస్యంతో,సోదరభావవాతావరణంలోనిర్వహించుకోవాలని చిగురుమామిడి సబ్–ఇన్‌స్పెక్టర్ ప్రజలకు సూచించారు. వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ నేపథ్యంలో మంగళవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వివిధ కులాలు, మతాలకు చెందిన ప్రజలు, యువజన సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు ఇతర మతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని, సోదరభావాన్ని కాపాడాలని కోరారు.

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వినాయక మండపాల ఏర్పాటుతో పాటు ఉత్సవాల నిర్వహణ సందర్భంగా ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన లేదా సమస్య తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112కు లేదా చిగురుమామిడి ఎస్సై మొబైల్ నంబర్ 8712670772కు సమాచారం అందించాలని సూచించారు.

వినాయక చవితి ఉత్సవాలను చిగురుమామిడి మండల ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిస్తూ కలిసికట్టుగా, ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని ఎస్సై కోరారు.

# వాసవి వారోత్సవాల్లో శోభ, అనితకు ఘన సన్మానం



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

హాలియా: వాసవి వారోత్సవాలను పురస్కరించుకుని హాలియా వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ, మాజీ రీజియన్ సెక్రటరీ మారం అనితలను ఘనంగా సన్మానించారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శోభ, అనితలను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. వాసవి క్లబ్ ద్వారా మహిళా సాధికారతతో పాటు సమాజ సేవలో అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి నీలా పద్మతో పాటు వనితా క్లబ్ సభ్యులు సుకన్య, అనిత, పద్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆర్యవైశ్య మహిళలు, వాసవి వనితా క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా గూడూరుకు చెందిన రషీదా బేగం షేక్ మంగళగిరిలో నేడు ప్రమాణ స్వీకారోత్సవం.

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026 :

నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన షేక్ రషీదా బేగం ఎన్ఆర్ఐ తెలుగు దేశం పార్టీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు డా. పిల్లి గురురాజా నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా సమన్వయం చేసేందుకు ఈ సెంట్రల్ కమిటీ పనిచేస్తోంది. ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా రషీదా బేగం షేక్‌కు బాధ్యతలు అప్పగించడం పట్ల గూడూరు ప్రాంతానికి చెందిన టీడీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంగళగిరిలో సెప్టెంబర్ 7న ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అభిమానులు పాల్గొని రషీదా బేగం షేక్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాల ప్రణాళిక, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులతో మరింత సమన్వయం, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం, వాటి అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

రషీదా బేగం షేక్ ఇటీవల టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పార్టీ కార్యక్రమాలు, ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకలాపాలపై చర్చించారు.

అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తా.. : రషీదా బేగం షేక్



ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రషీదా బేగం షేక్ తెలిపారు. ఎన్ఆర్ఐ టీడీపీ సెంట్రల్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సెప్టెంబర్ 9, మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ తో పాటు పలువురు మంత్రులు హాజరుకానున్నారు.

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు, ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు గూడూరు మైనారిటీల కృతజ్ఞతలు



గూడూరు పట్టణానికి చెందిన రషీదా బేగం అనేక ఏళ్లుగా కువైట్ లో ఉంటున్నారు. టీడీపీలో చురుగ్గా గతంలో పనిచేసిన అన్వర్ కు సోదరి అయిన రషీదా బేగంకు టీడీపీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించడంతో పట్టణ, నియోజకవర్గ మైనారిటీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక మహిళ అందులోనూ మైనారిటీ సామాజిక వర్గం నుండి వచ్చిన మహిళకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గౌరవ ప్రదమైన బాధ్యతలు అప్పగించడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, కేంద్ర సమాచార శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్ఆర్ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి గురురాజాలతో పాటు స్థానిక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమాయత్తం కావాలి








**-కూటమి ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.**
**దేవినేని అవినాష్, తన్నీరు నాగేశ్వరరావు**
**-జనసేన పార్టీ వీడి వైసిపి లోకి చేరిన కాపు సామాజికవర్గానికి చెందిన ముఖ్య నేతలు**

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జగ్గయ్యపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ పిలుపునిచ్చారు. గ్రామం నుంచి పట్టణం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎన్నికల కార్యాచరణలో నిమగ్నం కావాలని సూచించారు.

జగ్గయ్యపేట పట్టణం, పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ సంస్థాగత సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ళ చల్లారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

జనసేనకు షాక్.. వైఎస్సార్‌సీపీలోకి కాపు సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు

ఈ సమావేశంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

చిల్లకల్లు గ్రామానికి చెందిన కాపు సామాజిక వర్గ నాయకులు, జనసేన నాయకులు సుంకర వేణు, సుంకర ఆంజనేయులు, సంపత్ సైదేశ్వరరావు వారితో పాటుగా 8 కుటుంబాలు గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల సింహాద్రి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

అదేవిధంగా వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన జనసేన నాయకులు శరణం కృష్ణారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

తన్నీరు నాగేశ్వరరావు నాయకత్వంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో దేవినేని అవినాష్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వ అరాచకాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అరాచక పాలన సాగిస్తోందని, దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని అన్నారు.

ఎన్నికలు సమీపిస్తున్నాయని గ్రహించిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోని సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు హడావుడిగా ప్రారంభిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎన్నికల సమయంలో తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుంది.డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే ప్రశ్నిస్తోందని, కానీ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని నాయకులు మండిపడ్డారు.

యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా మాటలతో కాలం వెళ్లదీస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

గడప గడపకు ప్రజా పోరుబాట'కు ప్రజల నుంచి మంచి స్పందనజగ్గయ్యపేట పట్టణంలో గత రెండు రోజులుగా ప్రారంభమైన 'గడప గడపకు ప్రజా పోరుబాట' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు.

పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యలను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకుంటున్నామని, సమస్యలపై ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఐదు అంశాలతో పార్టీ సంస్థాగత కార్యాచరణ

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత సమావేశాలు, ఇంటింటా ప్రచారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు నాయకులు తెలిపారు.

పార్టీ కార్యక్రమాల్లో ప్రధానంగా ఐదు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు:

1. చంద్రబాబు పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించడం.
2. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమం, సంస్కరణలు, ప్రజలకు చేసిన మేలును వివరించడం.
3. క్యాడర్‌ను మోటివేట్ చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేయడం.
4. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ.
5. మండల, గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం.

సెప్టెంబర్ 5 నుంచి 22 వరకు సంస్థాగత సమావేశాలు నిర్వహించడంతో పాటు, సెప్టెంబర్ 12 నుంచి 22 వరకు మండల, వార్డు స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు.

సెప్టెంబర్ 23 నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించి, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, విలేజ్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' బుక్‌లెట్‌ను ప్రజలకు అందజేయనున్నట్లు వెల్లడించారు.

జగ్గయ్యపేటలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగ్గయ్యపేటలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలోనూ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉందని, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

జగ్గయ్యపేటలో మున్సిపల్ ఎన్నికలైనా, గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలైనా.. వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈవీఎంల పరిశీలనలో జగిత్యాల జనసేన నాయకులు బెక్కం జనార్దన్

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన ఈవీఎం, వీవీప్యాట్‌ల తనిఖీ ప్రక్రియలో జనసేన పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకుడు బెక్కం జనార్దన్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది సమక్షంలో ఈవీఎంల పనితీరు, సాంకేతిక పరిస్థితిని నిబంధనల మేరకు పరిశీలించారు.




ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడేందుకు చేపట్టే ఈ తనిఖీలను పర్యవేక్షించినట్లు బెక్కం జనార్దన్ తెలిపారు. ప్రజల ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం నిలబెట్టేలా అన్ని చర్యలు పారదర్శకంగా కొనసాగాలని ఆయన కోరారు.



## ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకుయూనిఫామ్, షూస్ పంపిణీ

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

ముల్కనూర్ మోడల్ స్కూల్ అండ్ కళాశాలలో విద్యార్థులకు యూనిఫామ్, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి సాంబారి భారతమ్మ కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదవాలని సూచించారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువు జీవితంలో ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని, క్రమశిక్షణతో పాటు పట్టుదలతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించగలడని విద్యార్థులను ప్రోత్సహించారు.

అనంతరం ముల్కనూర్ మోడల్ స్కూల్ అండ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి హర్జిత్ కౌర్‌కు 'శిక్షా రత్న అవార్డు2026' లభించిన సందర్భంగా గ్రామ సర్పంచ్



సాంబారి భారతమ్మ కొమురయ్య ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం సభ్యులు అందే సురేందర్, ఇర్షాద్ అలీ, నవీన్ కుమార్, రాములు, ఆసిఫ్ అలీ, శైలజ, కవిత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బ్యాగ్స్, షూస్ పంపిణీ.





ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

దేవరుప్పుల (సెప్టెంబర్ 08)మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజు జనగాం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కల్లూరు జితేందర్ రెడ్డి కళాశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం అందించే నోట్ బుక్స్,బ్యాగ్స్ షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠ్యపుస్తకాలతో పాటు,ప్రభుత్వం అందించే షూస్, బాగ్స్ విద్యార్థులకు ఉపయోగపడుతూ వారు మరింత ఉత్సాహంతో కళాశాలకు వచ్చి మంచి విద్యను అభ్యసించేందుకు దోహద పడుతాయి.బోర్డు చరిత్ర లో ఎప్పుడు కూడా నోట్ బుక్స్, బాగ్స్,షూస్ పంపిణీ చేయలేదు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ కళాశాలలో చదివే పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది . విద్యార్థిని, విద్యార్థులు అందరు కళాశా లకు ప్రతిరోజు హాజరై పాఠ్యాంశాలు బాగా అభ్యసించి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు, కళాశాలకు,అధ్యాపకులకు మంచి పేరు తెస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వకళాశాలలో చదివే విద్యార్థులు అందరు పేద విద్యార్థులు, తల్లి తండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం అన్ని సమాకురుస్తుంది అని అన్నారు.కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలిసిన విద్యా మెటీరియల్స్ ఇవ్వడం వల్ల ప్రభుత్వం కళాశాలలో విద్యార్థుల సంఖ్య బాగా పెరుగుతుంది. త్వరలో మధ్యాహ్న భోజనం కూడ పెట్టడం జరుగుతుంది.ప్రభుత్వ కళాశాలలో ప్రతి క్లాస్ రూం లో డిజిటల్ బోర్డ్ కలదు.వీటిని ఉపయోగించుకొని పాఠాలను సులువుగా అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాధికా, హరిత కుమారి, , రహీమున్నిసా, అనురాధ, రవీందర్, నరేష్, సలేహా భాను,ఉదయ్, మహేష్, శ్రీకాంత్,భవాని, వెంకటేశ్వర్లు,రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ లోటు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

కొత్తగా ప్రభుత్వం కొత్త పెన్షన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కానీ డిజిటల్ అసిస్టెంట్ లేదు

వృద్ధాప్య పెన్షన్ క్యాస్ట్ ఇన్కమ్ వగైరా సర్టిఫికెట్లకు సచివాలయ సిబ్బంది అయిన డిజిటల్ అసిస్టెంట్ ధ్రువీకరించాల్సిన బాధ్యత 60 వయసు ఉన్న వృద్ధులు సచివాలయం చుట్టూ చక్కర్లు,సుమారుగా 1050 ఓట్లు ఉన్న చిన్న గ్రామమైన పెండ్యాల వారి గూడెం పోలంపల్లి గ్రామంలో మూడు వేల లోపు ఓట్లు ఉన్నగ్రామంతో లింక్ అయి ఉన్నది ఇటు పోలంపల్లి అటు పెండ్యాల వారి గూడెం రెండు గ్రామాల వారు పోలంపల్లి సచివాలయంలో రావాల్సిందే డిజిటల్ అసిస్టెంట్ లేకపోవటం వల్ల అనేక మంది వృద్ధులు ఇతర పెన్షన్ దారులు ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలు అవుతున్న ఇంతవరకు ఆచూకీ లేని డిజిటల్ అసిస్టెంట్ తమకు క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు కావాలని వాటి కోసం నూతన పెన్షన్ అప్లై చేసుకోవాలని సచివాలయం షర్లు ప్రదక్షణాలు చేస్తున్నామని వాపోతున్న గ్రామస్తులు ఇక్కడ గ్రామ సచివాలయం బోర్డు కూడా లేకపోవడం గమనార్హం ఎంత దుస్థితిలో పోలంపల్లి గ్రామం,సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు.

## ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్ వేణుబాబు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా పింఛన్లు పొందేందుకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు సూచించారు.

అర్హులైన వారు కేటగిరీల వారీగా అవసరమైన ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను సిద్ధం చేసుకుని సంబంధిత వార్డు సచివాలయంలో (స్వర్ణ వార్డు) సమర్పించాలని కోరారు.ఆధార్ కార్డు జిరాక్స్,రైస్ కార్డు జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్స్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, విద్యుత్ మీటర్ నంబర్ (సొంత/అద్దె ఇల్లు)ఇంటి పన్ను నంబర్ (సొంత/అద్దె ఇల్లు) ఆధార్‌కు లింకైన మొబైల్ నంబర్ ఆధార్ అప్‌డేట్ హిస్టరీ అందజేయాలన్నారు. వితంతు పింఛన్‌కు భర్త మరణ ధ్రువీకరణ పత్రం(డెత్ సర్టిఫికేట్)వికలాంగుల పింఛన్‌కు



సదరం సర్టిఫికేట్ అర్హులైన ప్రజలందరూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,అవసరమైన పత్రాలతో తమ సంబంధిత వార్డు సచివాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## ఈనామ్ భూముల రిలే నిరాహారదీక్ష పోరాటానికి మద్దతు






ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

మనం చేపట్టిన రిలే నిరాహారదీక్ష పోరాటానికి మద్దతు తెలియజేయటానికి విజయవాడ నుంచి నందిగామ భూములు గురించి బాధితులు నాంపల్లి ఉమా మహేశ్వర రావు, కన్నెకంటి శివరామప్రసాదు, చలసాని నిత్య శ్రీనివాసరావు, తేలుగుంట్ల సుధాకర్, మరియు ఎస్ కె . నజీర్ మన శిభిరానికి వచ్చి వారి సంఘీభావం తెలియజేసినారు.

## క్షరాస్యతతో పాటు న్యాయ పరిజ్ఞానం అవసరం
## గొల్లప్రోలులో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్రజలు, పర్యావరణం, సుసంపన్నత కోసం న్యాయ సాక్షరత"అనే అంశంపై గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రజల హక్కులు, బాధ్యతలు, పర్యావరణ పరిరక్షణ, ఉచిత న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి 12వ ఏ.డీ.జే. కోర్టు ప్యానల్ న్యాయవాది మద్రి సత్యవతి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, వారి బాధ్యతలు, అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, బాధ్యతలను



సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ప్యానల్ లెవల్ వాలంటీర్ మొండి సూరిబాబు మాట్లాడుతూ ప్రజల హక్కులతో పాటు పర్యావరణ హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ మండల విద్యాశాఖ అధికారి వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు, బాలలు, వృద్ధులు, వినియోగదారులకు ఉన్న హక్కులు, వారికి కల్పించబడుతున్న న్యాయ పరిరక్షణ అంశాలను వివరించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే చట్టాలు, హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మద్రి సత్యవతి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెప్పారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి పాపారావు, వెంకటేశ్వరరావు, సీఆర్‌ఎంటీ ఆకుల రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యంగంపల్లి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు
## -గ్రామ సర్పంచ్ బొల్గాం యాదగిరి రెడ్డి



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో సర్పంచ్ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాలు నిర్వహించారు.ఎల్లమ్మ తల్లి గుడి వరకు పూసలి రాములు ఇంటి నుండి పెద్ద బోనం తోపాటు బోనాలను డప్పుల దమరుకంతో బైండ్లో ల జమాడిక తో మరియు శివ సత్తులతో గ్రామ యువకుల



ఉత్సాహంతో ఎన్నడూ లేని విధంగా మంగళవారం నాడు అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలందరూ ఇన్ని సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మన గ్రామంలో బోనాల పండుగ చాలా అద్భుతంగా,భక్తి భావంతో జరిగిందని గ్రామ సర్పంచ్ ను మరొకసారి గుర్తు చేశారు.ఈ



కార్యక్రమంలో సర్పంచ్ బొల్గాం యాదగిరి రెడ్డి, ఉప్ప సర్పంచ్ తోటపల్లి జంగయ్య,మాజీ సర్పంచ్ బొల్గాం శ్వేతా-యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు జంపుల రవీందర్,కేతమల్లరాధ-సత్యం,కొండలావణ్య-ప్రహలాద్,మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో సేంద్రియ పద్ధతిలో ఆరుతడి పంటలపై కార్యక్రమం



ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలోని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో వరి పంట ఎదుగుదల కోసం న్యూట్రి మరియు న్యూట్రి ప్లస్ రైతులకు ఉచితంగా ఇచ్చారు. ఈ మందులు చల్లేపది రోజుల ముందు గాని చల్లిన పది రోజుల తర్వాత జరిగింది. తరువాత ఏదైనా వేరే ఎరువులు చల్లుకోవాలి. తెలిపారు. వరిలో నీటిని ఆదా చేసుకుని విధానం తడి పొడి విధానాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డి ఎస్ఆర్ పద్ధతి



తడి పొడి విధానం, డ్రం సీడర్ పద్ధతి పై అవగాహన కల్పించారు. వీటి ద్వారా వరి సాగులో కూలీల కొరత అధికమించి తక్కువ ఖర్చుతో ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. వరి సాగులో నీటిని ఆదా చేసుకునే పద్ధతులను రైతులు అమలు చేసుకోవాలని వరిలో కలుపు తొలగించిన తర్వాత పొట్ట దశ వచ్చే సమయం వరకు ఎక్కువ నీరు అవసరం ఉండదని కేవలం తక్కువ నీటితో తడి పొడి విధానం పాటించి సాగు చేయవచ్చని సూచించారు నీరు వృధా కాకుండా వ్యాసాన్ని పంట చివరి దశ వరకు పొలాలకు సాగునీరు పెట్టుకోవచ్చు అన్నారు. ఈ విధానంలో సెంటీమీటర్ల ఎడబ్యుడి పైపును 15 సెంటీమీటర్ల వరకు రెండు సెంటీమీటర్ల ఎడంలో రంధ్రాలు చేసుకొని, జల్లెడ మాదిరి తయారు చేసుకుని దీన్ని పొలం గట్టు నుంచి మీటర్



దూరంలో రంధ్రాలు భూమికి సమాంతరంగా మునిగిపోయేలా అమర్చుకోవాలని సూచించారు. భూ ఉపరితలం నుంచి ఐదు సెంటీమీటర్ల వరకు నీరు కిందకు పడిపోయినప్పుడు ఐదు సెంటీమీటర్లు మాత్రమే నీటిని అందించాలని రైతులకు సూచించారు. ఈ పద్ధతి పాటిస్తే నీటి వృధాను అరికట్టడంతో పాటు వరి పంట నుంచి వెలువడే మిథేన్ వాయువల్ల కలిగే గ్లోబల్ వార్మింగ్ ని తగ్గించవచ్చు అన్నారు. తద్వారా 30% దిగుబడి సాధించవచ్చు అని తెలియజేశారు. క్షేత్రస్థాయి లో అవగాహనతో పాటు రైతులకు ఏ డబ్ల్యుడి పైపులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ, రాజశేఖర్, కారోబార్ సంజీవ్ వార్డ్ మెంబర్ సుజాత కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్ మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థులపై 'గొడ్డలి' పర్వం

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మెగా డీఎస్సీ అభ్యర్థులపై వైసీపీ 'గొడ్డలి' పర్వం ఇంకా ఆగడం లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అనేది శవ రాజకీయాల పునాదులపై పుట్టిన నీచ సంస్కృతి గల పార్టీ అని విమర్శించారు. కన్న తండ్రి మరణిస్తే ఏ కొడుకైనా శోకసంద్రంలో మునిగిపోతాడని, జగన్ మాత్రం తాను సీఎం కావాలనే యావతో సంతకాల సేకరణలో బిజీగా గడిపిన స్వార్థపరుడని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కోడికత్తి డ్రామాలు ఆడి, సొంత బాబాయ్‌ని గొడ్డలితో చంపించి నారాసుర రక్తచరిత్ర అంటూ సానుభూతి పొంది గద్దెనెక్కిన చరిత్ర జగన్‌ది కాదా అని నిలదీశారు. బాబాయ్‌కి గొడ్డలిపోటు, కన్న తల్లికి, తోడబుట్టిన చెల్లికి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే నైతిక అర్హత లేదన్నారు.'ఒక్క అవకాశం' అంటూ అధికారంలోకి వచ్చి 150కి పైగా ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం




వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయకుండా ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను నట్టేట ముంచారని మండిపడ్డారు. యువతను గంజాయి, డ్రగ్స్ మత్తులోకి నెట్టి అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని నాశనం చేశారని, నాసిరకం కల్తీ మద్యంతో ఏకంగా 30 వేల మందికి పైగా ప్రాణాలు బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గురువులను మద్యం షాపుల వద్ద కాపలా పెట్టి అవమానించిన వైసీపీ నేతలు, నేడు కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీపై నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని జగన్, నియామకాలను అడ్డుకోవడానికి ఏకంగా 300 పిటిషన్లు వేయిస్తే దేశ సర్వోన్నత న్యాయస్థానాలు వాటన్నింటినీ కొట్టివేశాయని గుర్తుచేశారు.యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు వైసీపీ కుట్రలన్నింటినీ ఛేదించారని కొనియాడారు. కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత లోకేష్‌కే దక్కుతుందన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో యువత ఎంతో శ్రమించి సాధించిన కొలువులను చూసి ఓర్వలేక వైసీపీ రాక్షసానందం పొందుతోందని విమర్శించారు. ప్రజలు ప్రశాంతంగా జీవిస్తుంటే చూడలేని జగన్, కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి శవాల గుట్టలపై రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ, ఉత్తరాంధ్ర కాలువ, పోలవరం సహా 36 కీలక ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, మంత్రులకు నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశిస్తూ 'సూపర్ సిక్స్' పథకాలతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి

ట్రైనెట్ న్యూస్ 08ఆగస్ట్ 2026

పిడుగు పడి ఒక వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన కుదరవల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. గ్రామంలో సాయంత్రం వేళలో ఒక్కసారిగా వర్షాలు పిడుగులు బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన బేతాళ కరుణాకర్ రావు బుడమేరు ప్రాంతంలో ఉన్న పొలంలోకి అదే సమయంలో వెళ్ళాడు. ఒక్కసారిగా పిడుగు పడి పొలంలోనే అక్కడికక్కడ మృతి చెందాడు. వర్షం తగ్గిన తర్వాత గ్రామానికి చెందిన కొందరు రైతులు అటువైపు వెళ్ళగా కరుణాకర్ రావు మృతదేహాన్ని గమనించారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటాహుటిన పొలంలోకి వెళ్లి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు. మృతుడికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నాడు. పొలంలోకి వెళ్లిన భర్త వికత జీవిగా ఇంటికి రావడంతో భార్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటివరకు గ్రామంలో అందరికీ కనిపించిన కరుణాకర్ రావు అప్పటికప్పుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయమై నందివాడ ఎస్సై సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని గ్రామ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



## ప్రైవేట్ వ్యక్తితో ధరణి రిజిస్ట్రేషన్లు




**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్న ప్రైవేట్ వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ లాగిన్ తో రిజిస్ట్రేషన్ చేస్తున్న వైనం అడిగితే ఆఫీసు ఉద్యోగినంటున్న ప్రైవేటు వ్యక్తి దగ్గరుండి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ పనిచేసే వాళ్లు లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తితో చేయిస్తున్నామంటున్న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గోలి ప్రభాకర్ కి సన్మానం

**ట్రైనెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:**
బీజేపీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని గోలి ప్రభాకర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ఉమ్మడి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర కార్యదర్శిగా మరియు బీజేపీ ప్రస్తుత తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిగా పని చేసి 2009 లో బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు.పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ దివ్యాశీగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.భవిష్యత్లో ప్రభాకర్ కి ఇంకా ఉన్నత పదవులు



లభించాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో నాగం సత్తిరెడ్డి, బీమిడి తిరుమల రెడ్డి, మోత్కూర్ మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, పాండురంగ చారి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉస్మానియా నుంచి పీహెచ్‌డీలు



**హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్08**
ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాలు అందుకుని అరుదైన ఘనత సాధించారు. నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీ పరిధికి చెందిన కుకుడాల ఆంజనేయులు, కుకుడాల హైమావతి, కుకుడాల బాలకృష్ణలు మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాలు అందుకున్నారు.
భారత్ బయోటెక్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం చేతుల మీదుగా వారికి పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేశారు. కుకుడాల ఆంజనేయులు కామర్స్ విభాగంలో, కుకుడాల హైమావతి వృక్షశాస్త్రంలో, కుకుడాల బాలకృష్ణ సామాజిక శాస్త్రం (సోషియాలజీ)లో పరిశోధనలు పూర్తి చేసి డాక్టరేట్ పొందారు.
కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ మొక్కవోని దీక్షతో ఉన్నత విద్యను అభ్యసించామని వారు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అత్యున్నత విద్యా పట్టా అందుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు ప్రస్తుతం ఆంజనేయులు హాలియా పట్టణంలోని శ్రీశ్లోక పాఠశాల ఛైర్మన్‌గా, హైమావతి అనుముల కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా, బాలకృష్ణ నల్గొండ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
తమ పరిశోధనలకు నిరంతరం ప్రోత్సాహం అందించిన ప్రొఫెసర్లు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ఒకేసారి పీహెచ్‌డీలు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానంలో హుండీ లెక్కింపు వచ్చిన ఆదాయం రూ.29,47,353/-




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్08**
కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, తొలి తిరుపతి గ్రామంలో లో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామివారి హుండీలను లెక్కించారు.గత 85 రోజుల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయం రూ.23,44,396/- కాగా, అన్నదానం హుండీ ద్వారా రూ.6,02,957/- ఆదాయం సమకూరింది. దీంతో మొత్తం హుండీ ఆదాయం రూ.29,47,353/-గా వచ్చిందని,అదేవిధంగా హుండీల ద్వారా బంగారం 0.143 గ్రాములు మరియు వెండి 0.711గ్రాములు లభించినట్లు అధికారులు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కాకినాడ జిల్లా దేవాదాయ ధర్మాదాయ అధికారి వి. వెంకటేశ్వరరావు, కాకినాడ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వి.ఫణీంద్ర కుమార్, కాజులూరు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి కె.సోమరాజు, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీమతి మొయిళ్ల సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు వంక మహేష్,జట్ల రాంబాబు, లక్కరాజు రామకృష్ణ, గ్రామస్తులు, తుని, అనపర్తి గ్రామాలకు చెందిన శ్రీవారి సేవకులు, దేవస్థానం అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, కాంద్రకోట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది హరిబాబు,నానిసమక్షంలోపారదర్శకంగానిర్వహించబడిందని, అలాగే హుండీ లెక్కింపు ప్రక్రియను దేవస్థానం సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారని, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీ వడ్డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అంతర్జాతీయ అక్షరాశ్యత దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్08**
పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎల్.దేవి రత్నకుమారి అధ్యక్షతన కట్టమూరు జెడ్.పి.పి హైస్కూల్ నందు అంతర్జాతీయ అక్షరాశ్యత దినోత్సవం ను పరిష్కరించుకుని న్యాయ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ
**సందర్భంగా ఆమె మాట్లాడుతూ**
న్యాయ సేవాధికార చట్టం 1987, బాల్య వివాహాల నిషేధ చట్టం,పొక్సో గురించి,అలాగే ఉచిత నిర్బంధ విద్య,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు వివిధ సైబర్ నేరాలు మరియు వాటి నియంత్రణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్



ఎల్.దేవిరత్నకుమారి, ప్రధానోపాధ్యాయులు యు.మీనా మాధురి, పెద్దాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి సత్యనారాయణ, పెద్దాపురం సబ్ ఇన్స్పెక్టర్ యు.పాపారావు మరియు ఇతర న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ప్రతికంఠం కిష్ణమరాజు శతజయంతి:1926-2026
## అవినీతికి తావులేని పోలీస్, ఆత్మీయతకు నిలువెత్తు రూపం

**ట్రైనెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:**
తెలుగు నేలపై నిజాయితీకి, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన పోలీస్ అధికారి ప్రతికంఠం కిష్ణమరాజు. వారి శత జయంతి (1926-2026) ఈ సంవత్సరం జరుపుకోవడం మనందరికీ గర్వకారణం.
జననం, బాల్యం, విద్యాభ్యాసం: పూర్వపు వరంగల్ జిల్లా, కోడూరు గ్రామం వీరి జన్మస్థలం. తల్లి రాధమ్మ, తండ్రి సోమరాజులకు జన్మించారు. ఐదుగురు అన్నదమ్ములు, ముగ్గురు చెల్లెళ్లతో కూడిన పెద్ద కుటుంబంలో ఒక అన్న, ముగ్గురు తమ్ముళ్లు వీరికి ఉన్నారు. ఆ రోజుల్లోనే విద్యను అభ్యసించడానికి జనగాం వెళ్లి, ఆ ప్రాంతంలోనే ప్రాథమిక విద్య పూర్తిచేసారు. హన్మకొండలో పదవ తరగతి ఇంటర్మీడియట్ పూర్తిచేసారు. మొదటి పట్టభద్రునిగా ఉస్మానియాలో డిగ్రి పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. చదువు పట్ల వారికున్న తపన, ఆ రోజుల్లో డిగ్రీ పూర్తి చేయడం అనేది వారి పట్టుదలకు నిదర్శనం. తర్వాత న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు.
**పోలీస్ శాఖలో చెరగని ముద్ర:**
ఉద్యోగ జీవితంలో 1960 లో సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రారంభించి పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వివిధ హోదాల్లో పనిచేసి, చివరకు అడిషనల్ ఎస్పీగా పదవీ విరమణ చేశారు. హైదరాబాద్ మూసారాంబాగ్ లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన కాలంలో ప్రజల నోటిలో "సర్కిల్ సాబ్"గా సుప్రసిద్ధులయ్యారు.ఆ కాలంలో పోలీస్ అంటేనే భయం. కానీ కిష్ణమరాజు దగ్గరకు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉండేది. తన సర్వీస్ మొత్తం అవినీతికి ఏమాత్రం తావివ్వకుండా, నిజాయితీకి కట్టుబడి పనిచేశారు. లాఠీ కంటే మాటకే విలువ ఇచ్చే అధికారిగా,పెద్దలను గౌరవిస్తూ, చిన్నలను ఆదరిస్తూ అందరి మన్ననలు పొందారు. వీరు సర్వీస్ లో ఎన్నో క్లిష్టమైన కేసులకు పరిష్కారం చూపారు.వీరి



ప్రతికంఠం కిష్ణమరాజు

పేరు పోలీసు శాఖలో రాష్ట్రపతి మెడల్ కు రికమెండ్ చేసారు.పదవి విరమణం తర్వాత న్యాయవాది గా హైకోర్టులో ప్రాక్టీస్ చేసారు.
వీరు ఆచార్య బిరుదరాజు రామరాజు సమకాలికుడు దగ్గరి బంధువు బాల్య స్నేహితులు.
**కుటుంబానికి పెద్ద దిక్కు, సమాజానికి మార్గదర్శి:**
ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడిన తర్వాత కూడా తన మూలాలను మర్చిపోలేదు. తన కుటుంబ సభ్యులనే కాక, స్నేహితుల పిల్లలను సైతం చేరదీసి, వారికి ఆశ్రయం ఇచ్చి, చదువులు చెప్పించి, వారి జీవితాల్లో వెలుగు నింపారు. ఆయన ఇల్లు ఒక కుటుంబానికి ఆలయం, ఎందరికో ఆశ్రయం.
సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. తన స్వగ్రామం కోడూరు అభివృద్ధి కోసం, విద్య కోసం తన వంతు సహాయం అందిస్తూ ఉండేవారు.
శత జయంతి నివాళి: 1926 లో ప్రారంభమైన ఆ జీవన ప్రయాణం, ఒక వ్యక్తి జీవితం ఎలా ఉండాలో, ఒక అధికారి ఎలా నడుచుకోవాలో, ఒక పెద్ద ఎలా ఆదుకోవాలో నేటి తరానికి సజీవ పాఠం. కిష్ణమరాజు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు నాటిన నిజాయితీ, ఆత్మీయత, సేవా భావం అనే విత్తనాలు నేడు మన కుటుంబంలో వృక్షాలై



**ఆత్మకూరు(ఎం)మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.**

ఉన్నాయి. ఈ శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మనసారా నివాళులర్పిస్తూ, వారి ఆశయాలను కొనసాగించడమే మనం **వారికి ఇచ్చే నిజమైన గౌరవం.**
కుటుంబ నేపథ్యం: వీరికి ముగ్గురు కుమార్తెలు ముగ్గురు కుమారులు పెద్దకుమార్తె విజయలక్ష్మి భర్త డా.దేవరాజు మదన్ మోహన్ రాజు వీరి కుటుంబం లండన్ లో స్థిరపడ్డారు వీరు ప్రముఖ వైద్యులు.రెండవ కుమార్తె వసుంధర భర్త బిరుదరాజు అశోక్ రాజు వీరు ఆర్ టీ సి డిపో మేనేజర్ గా రిటైర్ అయ్యారు.మూడవ కుమార్తె అరుంధతి భర్త డా.చెన్నమాధవుని దామోదర్ రాజు వ్యవసాయ శాఖలో ప్రముఖ సైంటిస్ట్ గా వున్నారు.
పెద్దకుమారుడు పద్మనాభ రాజు పోలీస్ డిపార్ట్మెంట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వుండి ఇటీవల దివంగతులయ్యారు.
రెండవ కుమారుడు శ్యాం సుందర్ రాజు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా అమెరికాలో స్దిర పడ్డారు.మూడవ కుమారుడు గుణవర్ధన్ రాజు సాఫ్ట్వేర్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్ గా వున్నారు.జోహార్ ప్రతికంఠం కిష్ణమరాజుకి!అంటున్న ఆత్మకూరు(ఎం)మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.

## బసంతాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు08:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపురం గ్రామాన్ని మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. బసంతాపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద చేస్తున్నటువంటి సర్వే కార్యక్రమాన్ని సందర్శించి సర్వే చేసే విధానాన్ని తెలుసుకోవడం జరిగింది.అలాగే గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ని సందర్శించి అంగన్వాడి సెంటర్ విద్యార్థులతో మరియు స్కూలు విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలు ఎలా ఉన్నాయని తెలుసుకొని టీచర్లను అభినందించడం జరిగింది.తర్వాత గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు మరియు అంగన్వాడీ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బసంతాపురం గ్రామ ప్రజలు గ్రామంలో రేషన్ దుకాణం లేనందున పక్క గ్రామమైన కాల్వపల్లికి వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు గురవుతున్నారని సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి తెలియజేయడంతో గ్రామానికి రేషన్ దుకాణం మంజూరు చేయాలని సంబంధిత అధికారితోమాట్లాడిహామీఇవ్వడంజరిగింది.
తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సక్రమంగా జరుగుతూ ఉన్నాయని తెలుసుకున్నాను మరియు సర్వేలో భాగంగా రైతులు అధికారులకు






సహకరిస్తున్న విధానం చాలా బాగుంది. ఏలాంటి ఆటంకం లేకుండా సర్వే జరుగుతుందని భావిస్తున్నాను అని మరియు రాజాపేట మండలంలో చిన్న గ్రామమైన బసంతాపురం చాలా ఆదర్శంగా కనిపిస్తుంది. అలాగే మీరు ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయాలి అని సర్పంచ్ ని అభినందించడం జరిగింది. మరియు గ్రామంలోని యువకులు మెండు భాస్కర్ రెడ్డిని మరియు మెండు ఉపేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బసంతాపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్ మరియు వార్డు మెంబర్లు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ మాధవి, గంధ మల్ల కవిత, వడ్లకొండ రాములమ్మ, ములకలపల్లి రమేష్ మరియు గ్రామ పెద్దలు మెండు మధుసూదన్ రెడ్డి, మెండు మహేంద్రరెడ్డి,మెండు చిన్నా నరసింహారెడ్డి, మెండు సాయికుమార్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ గౌడ్, గుల్లపల్లి వినయ్ గౌడ్, వడ్లకొండ మహేష్ బాబు, వివో మెండు పల్లవి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో దడవాయిల పాత్ర కీలకమైనవి

**-దడవాయి కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిస్కారం**
**- ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ డా. జి. సంజీవ రెడ్డి**

**రవీంద్ర భారతి, హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 9 :**
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉన్న వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న దడవాయిల (తూకం) కార్మికుల పాత్ర కీలకమైనదని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంతోపాటు కనీస వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరిస్తామని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ డా. జి. సంజీవ రెడ్డి హామీ ఇచ్చారు. దడవాయిల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. హైదరాబాద్, రవీంద్ర భారతిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ దడవాయిల యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి) రాష్ట్ర సదస్సు నిర్వహించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి దాదాపు 1500 మంది దడవాయిల కార్మికులు పాల్గొన్న ఈ సదస్సులో డా. జి. సంజీవ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి కనీస వేతనాలు, పి.ఎఫ్, గ్రాటియుటి, ఈ.ఎస్.ఐ, ఆరోగ్య భీమా ఇతర సౌకర్యాలు పొందడానికి దడవాయి కార్మికులు అర్హులని, వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో



పరిష్కరిస్తానన్నారు. దడవాయి కార్మికులు ఐక్యంగా పోరాడితేనే సమస్యల పరిస్కారమైతాయని, ఐ.ఎన్.టి.యు.సి దడవాయి కార్మికులకు అండగా ఉంటూ వారికీ గౌరవం,
గుర్తింపు, సామజిక, ఉద్యోగ భద్రత కల్పనకై కృషి చేస్తుందని డా. జి.సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. .
మొగుళ్ళ రాజి రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు న్యాయమైన తూకం అందించే దడవాయిల కార్మికుల డిమాండ్లు కూడా న్యాయమైనవేనని అన్నారు. దడవాయిలకు మెరుగైన పని పరిస్థితులు, తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల అమలుకై డా. జి.సంజీవరెడ్డి నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామన్నారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న దడవాయిల కార్మికుల డిమాండ్లు



న్యాయమైనవని, చట్టం ప్రకారం వారికీ కనీస వేతనాలు, పి.ఎఫ్, గ్రాటియుటి, ఈ.ఎస్.ఐ, ఆరోగ్య భీమా అమలు చేయవచ్చునన్నారు. దడవాయిల కార్మికుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి ఐ.ఎన్.టి.యు.సి సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వై. నాగన్న గౌడ్, వి. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. ఏ. జలీల్, కార్యదర్శి నల్ల సంజీవ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్ ల చైర్మన్లు రంగరెడ్డి, సతీష్, ఆనంద్ రావు పాటిల్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవి కుమార్ అతిథులుగా పాల్గొన్నారు . యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్. సురేందర్ రెడ్డి, ఎన్. రవి కుమార్, రాష్ట్ర నాయకులు బి. వీరన్న, సంజీవ్ కుమార్, సుదర్శన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు




ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు08:
బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డిని హైదరాబాద్ వనస్థలిపురంలోని వారి నివాసంలో ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

## రేవంత్ రెడ్డి నిరంకుశ విధానాలను నిరసిస్తూ భారీ నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు 08:
బిఆర్ఎస్ శాసనసభ్యులను అసెంబ్లీ లోపలికి రానివ్వకుండా కర్కశంగా వ్యవహరించిన పోలీసులు మరియు మహిళా శాసనసభ్యుల చీర పట్టుకొని లాగి, వారిని గొంతు పట్టుకొని లాగిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరకుంశ విధానాలను నిరసిస్తూ మునుగోడు నియోజకవర్గ కేంద్రములో భారీ నిరసన తెలిపిన మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, మహిళామణులు.



## వాసవి వారోత్సవాల్లో శోభ, అనితకు ఘన సన్మానం



నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: వాసవి వారోత్సవాలను పురస్కరించుకుని హాలియా వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ చార్టర్డ్ ప్రెసిడెంట్ గార్లపాటి శోభ, మాజీ రీజియన్ సెక్రటరీ మారం అనితలను ఘనంగా సన్మానించారు.
వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శోభ, అనితలను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. వాసవి క్లబ్ ద్వారా మహిళా సాధికారతతో పాటు సమాజ సేవలో అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.
కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి నీలా పద్మతో పాటు వనితా క్లబ్ సభ్యులు సుకన్య, అనిత, పద్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.
అలాగే ఆర్యవైశ్య మహిళలు, వాసవి వనితా క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కెసిఆర్ ఫాం హౌస్ దగ్గరకు వెళ్లడం కాంగ్రెస్ పార్టీది పిరికిపంద చర్య



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు08:
బిఆర్ఎస్ పార్టీ మోటకొండూర్ సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు మాట్లాడుతూ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీ నాయకుడైన కేసీఆర్ చావును కోరుకోవడం విడ్డూరంగా ఉంది. ఇదే కాంగ్రెస్ పార్టీకి దళితుల మీద ప్రేమ ఉంటే అంబేద్కర్ అభయస్తం కింద 25 లక్షలు ఇస్తామన్నారు. ఎంతమంది దళితులకు అమలు చేశారు.ఎంతమంది దళితులకు దళిత బంధు ఇచ్చినారు.దళిత డిక్లరేషన్లు ఏమైనాయి ఇంతవరకు.అలాగే ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారు.ఏ ప్రభుత్వం దళితులకు సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు వెయ్యలేదు.ఈ ప్రభుత్వం దళితుల మీద మొసలు కన్నీరు కారుస్తున్నారు. కాంగ్రెస్ గుండాలరా కెసిఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే యావత్ తెలంగాణ మొత్తం రణరంగమే.కాంగ్రెస్ నాయకులు కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గర ధర్నా గాని కెసిఆర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకులందరూ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు చావు డప్పు మోగిస్తాం.అలాగే మంత్రుల, ఎమ్మెల్యేల ఇంటి ముందు చావు డప్పు మోగిస్తామని అన్నారు.

## ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న పల్లెర్ల సిపిఐ నేతలు



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు08:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ మూడోవ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న పల్లెర్ల సిపిఐ నేతలు ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి దుర్గపతి నర్సయ్య మాట్లాడుతూ యువత సమస్యలపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు రూపకల్పన చేయనున్న సందర్భంగా యువత ఐక్యతే మన బలం యువత హక్కుల సాధనే మన లక్ష్యం యువత రాజకీయంలో పాల్గొనలనీ జిందాబాద్ యువజన ఉద్యమం వర్ధిల్లాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు కిష్టయ్య లింగయ్య గోపాల్ రాములు వెంకటేష్ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బి స్మార్ట్ పోచంపల్లి అధ్యక్షులుగా లింగా స్వామి నియామక పత్రం అందించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలందర్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్,యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు 08:
బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి అధ్యక్షతన పోచంపల్లి మండల కమిటీ అధ్యక్షులుగా చెరుకు లింగస్వామి సెక్రటరీగా బుగ్గ లింగస్వామి కోశాధికారిగా ఎన్ సజీవ్ కుమార్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్ పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని వారికి అండగా ఉండి అన్ని రకాలు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతు నాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని పాఠశాలల సమర్థవంతంగా నిర్వహించేందుకు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి చిట్టిబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల బసవ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణంరాజు, మల్లేశం,రావుల జంగయ్య, జానీ,వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓయూలో 85వ స్నాతకోత్సవం..

- 640 మందికి పీహెచ్‌డీ పట్టాలు.. 71 మందికి బంగారు పతకాలు..
-ఉద్యోగాల కోసం వెతకకుండా.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా..







ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 85వ వార్షిక స్నాతకోత్సవంమంగళవారంఠాగూర్ఆడిటోరియం లో ఘనంగా జరిగింది. తెలంగాణ గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. కృష్ణ ఎం. ఎల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 640 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ పట్టాలు, వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 71 మందికి బంగారు పతకాలను ప్రదానం చేశారు. ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ విశ్వవిద్యాలయ వార్షిక నివేదికను సమర్పించారు.

స్నాతకోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ యువత ఉద్యోగాలు కోరుకునే వారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే వారిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

దేశాభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, స్వయం ఆధారిత యువత అవసరమని పేర్కొన్నారు. యువతను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుంచి రక్షించేందుకు సమాజం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. దాదాపు 1,500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయ చారిత్రక ప్రాంగణం తనను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. పీహెచ్‌డీ పట్టాలు, బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులను అభినందించడంతో పాటు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, పరిశోధనా పర్యవేక్షకుల కృషిని ప్రశంసించారు. ముఖ్య అతిథి డా. కృష్ణ ఎం. ఎల్లా మాట్లాడుతూ విద్యార్హతలకు మాత్రమే పరిమితం కాకుండా యువత నూతన ఆవిష్కరణలు, పారిశ్రామికత, సమాజ సమస్యలకు పరిష్కారాల దిశగా ఆలోచించాలని సూచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులైన మాజీ ప్రధాని దివంగత పి.వి. నరసింహారావు, వ్యోమగామి రాకేశ్ శర్మ, ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనెగల్, మాజీ ఆర్‌బీఐ గవర్నర్ డా. వై.వి. రెడ్డి తదితరుల వారసత్వాన్ని ప్రస్తుత విద్యార్థులు కొనసాగించాలని అన్నారు. మాతృభాషలో విద్యాభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలని, కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతలను అభ్యసనం, పరిశోధన, సృజనాత్మకతకు వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్ విభాగంలో ఎస్టీ విద్యార్థి సమర్పించిన ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్‌కు తెలంగాణ గవర్నర్ గోల్డ్ మెడల్ సహా మొత్తం 71 బంగారు పతకాలను అందజేశారు. కళలు, వాణిజ్యం, విద్య, ఇంజినీరింగ్, ఇన్ఫర్మాటిక్స్, న్యాయ, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, సైన్స్, సోషల్ సైన్సెస్, టెక్నాలజీ తదితర విభాగాలకు చెందిన 640 మంది డాక్టరల్ పరిశోధకులు పట్టాలు అందుకున్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు, పరిశోధన, ఆవిష్కరణలు, సంస్థాగత అభివృద్ధికి ఓయూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మారుతున్న ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేలా విద్యార్థులు, పరిశోధకులను తీర్చిదిద్దడంతో పాటు పరిశోధన ఫలితాలు సమాజానికి ఉపయోగపడేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఓయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, డీన్లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విశిష్ట అతిథులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్‌కు టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్08
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను నియమించాలని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ లో ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జేఏసీ చైర్మన్ రవీందర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బంజారా సామాజిక వర్గానికి సుమారు 15 కోట్ల జనాభా ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రభుత్వం అధికారికంగా 25 లక్షల మంది బంజారాలను గుర్తించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో లంబాడ, బంజారా వర్గాల ప్రజలు కీలకంగా వ్యవహరించారని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఈ



సామాజిక వర్గానికి తగిన గౌరవం, ప్రాధాన్యత, మంత్రి పదవి దక్కలేదని అన్నారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులు ఆలోచించి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోరిక బలరాం నాయక్‌ను టీపీసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగానియమించాలనికోరారు.దేశవ్యాప్తంగా ఉన్న బంజారా వర్గానికి కాంగ్రెస్ పార్టీలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
తెలంగాణలో ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవులు కల్పించిందని, ఎస్టీ వర్గానికి ఇప్పటివరకు ఆ అవకాశం దక్కలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్న బలరాం నాయక్‌కు టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని లంబాడీ సంఘాల తరఫున కోరారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రవి నాయక్, ప్రవీణ్ నాయక్ మాలోత్, సురేష్ నాయక్, గోపి నాయక్, స్నేహ, స్వప్న, రమేష్, ప్రకాష్,ఎల్‌హెచ్‌పీఎస్‌నాయకురాలురుక్మిణిబాయి, టీఆర్‌పీఎస్ నాయకురాలు సంధ్యాబాయి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కొర్ర లక్పతి, చందులాల్ రాథోడ్, భూక్య భాస్కర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, రంగాలాల్ నాయక్, గుగులోతు శ్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాలను దాటి.. డాక్టరేట్ సాధించిన ఆంజనేయులు

నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్
హాలియా: హాలియా ప్రాంతానికి చెందిన విద్యావేత్త, శ్రీ శ్లోకా స్కూల్స్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకుని అరుదైన ఘనత సాధించారు.
హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా ఆంజనేయులు డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటెక్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి కుమార్ ములుగారం తదితరులు పాల్గొన్నారు.వాణిజ్య శాస్త్ర విభాగంలో పరిశోధన పూర్తి చేసినందుకు ఆంజనేయులకు ఈ డాక్టరేట్ లభించింది. ఈ ఘనత పట్ల ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు, విద్యావేత్తలు,




శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.
హాలియా ప్రాంతానికి చెందిన ఆంజనేయులు సామాజికంగా వెనుకబడిన వర్గానికి చెందిన సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ విద్యారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు. పట్టుదల, కృషి, విద్యపై ఉన్న ఆసక్తితో ఉన్నత స్థాయికి ఎదిగి ప్రస్తుతం శ్రీ శ్లోకా స్కూల్స్ చైర్మన్‌గా విద్యారంగంలో సేవలందిస్తున్నారు.
సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించే స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక పరిమితులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆంజనేయుల విజయగాథ నిరూపిస్తోందన్నారు.
డాక్టరేట్ సాధించిన కుకుడాల ఆంజనేయులను పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## ప్రత్తి--మల్బరీ పంటల పరిశీలన.. రైతులకు పలు సూచనలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్08
జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు మంగళవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్రామంలోని ప్రత్తి, మల్బరీ పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంటల సాగు, పురుగు మందుల వినియోగం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా పట్టు రైతులు తమ సమస్యలను జిల్లా వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్తి పంటకు వినియోగించే కొన్ని పురుగు మందుల ప్రభావం మల్బరీ తోటలపై పడటంతో పట్టు పురుగులకు హాని కలుగుతోందని, దీంతో పట్టు పురుగులు పట్టుగూడు కట్టడం లేదని వివరించారు.
దీనిపై స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు.. ప్రత్తి, మల్బరీ తోటలను జోన్ పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. రైతులుఎదుర్కొంటున్న సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, దీనిపై సమగ్ర నివేదిక సమర్పిస్తామని తెలిపారు.



**సీసీఆర్సీ రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన**

కౌలు రైతులకు, సీసీఆర్సీ కార్డు కలిగిన రైతులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. రేపటి నుంచి వారం రోజులపాటు ప్రతి రైతు సేవా కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రైతులకు సమీపంలోని బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.
ఈ పర్యటనలో పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి. స్వాతి, మండల వ్యవసాయ అధికారి కె.వి.వి. సత్యనారాయణ, సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బి. గీతారాణి, పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త ఇ. భువనేశ్వరి, ఇతర వ్యవసాయ, పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది పైల రాజా, పుట్ట ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



## గ్రాఫాలజీ, వ్యక్తిత్వ వికాస రంగాల్లో భూమా శ్రీనివాసరావు సేవలు మరువలేనివి



**రవీంద్ర భారతి, హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్ 8 :**
గ్రాఫాలజీ, సైకాలజీ, కౌన్సిలింగ్, వ్యక్తిత్వ వికాస రంగాల్లో భూమా శ్రీనివాసరావు అందిస్తున్న సేవలుఅపూర్వమైనవని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ మధుసూదన చారి అన్నారు. గ్రాఫాలజిస్ట్‌గా గుర్తింపు పొందిన సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీలు పొందిన శ్రీనివాసరావు, గ్రాఫాలజీలో పలు డిప్లొమా కోర్సులు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణలను పూర్తి చేశారని పేర్కొన్నారు. లెక్చరర్, కౌన్సిలర్, సైకాలజిస్ట్, గ్రాఫాలజిస్ట్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమన్నారు.శ్రీనివాస రావుకు లయన్స్ క్లబ్ బెస్ట్ గ్రాఫాలజిస్ట్ అవార్డు, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియన్ ఎక్సలెన్స్ అవార్డు గ్రాఫాలజీ అండ్ సోషల్ వర్కర్ అవార్డును అందుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## కిశోర్ దా స్మృతిలో 'గాతా రహే హమారా దిల్ -- సీజన్ 15'
## హిందీ, తెలుగు కరావోకే గీతాలతో సంగీత విభావరి




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
ప్రముఖ గాయకుడు కిశోర్ కుమార్ (కిశోర్ దా) స్మృతిలో చిత్రపు బ్రదర్స్ కల్చరల్ అండ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గాతా రహే హమారా దిల్ -- సీజన్ 15' పేరుతో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నారు.
హిందీ, తెలుగు చిత్రసీమకు చెందిన ప్రసిద్ధ గీతాలను కరావోకే రూపంలో గాయనీ గాయకులు ఆలపించి సంగీతాభిమానులను అలరించనున్నారు. కార్యక్రమంలో ఎస్.వి. రావు, సుబ్రహ్మణ్యం డి., బి. చిరంజీవి, సింధుజ, జ్యోతి గాన సరస్వతి, జయలలిత ఎ., వి. సవిత శ్రీ తదితరులు పాల్గొని తమ గాన ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో సి. రవీందర్, సి. ప్రకాష్, సంగీత సాంస్కృతిక సేవారత్న సి. పురుషోత్తం, అశోక్ కుమార్ తదితరులు పాల్గొననున్నారు.




హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, దీక్షితులు కళావేదికలో సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సంగీత విభావరి జరగనుంది. కార్యక్రమాన్ని యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ముకేష్ 50వ వర్ధంతి సందర్భంగా 'కభీ కభీ మేరే దిల్ మే' సంగీత విభావరి
## ప్రముఖ గాయకుడు ముకేష్‌కు రామ్‌క్రి మెలోడీస్ ఘన సంగీత నివాళి







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
హిందీ సినీ సంగీత ప్రపంచంలో తన మధుర గానంతో చిరస్థాయిగా నిలిచిన ప్రముఖ గాయకుడు ముకేష్ 50వ వర్ధంతిని పురస్కరించుకుని రామ్‌కి మెలోడీస్ ఆధ్వర్యంలో 'కభీ కభీ మేరే దిల్ మే' పేరుతో ప్రత్యేక సంగీత విభావరి నిర్వహిస్తున్నారు.
ముకేష్ ఆలపించిన ఎన్నో సూపర్‌హిట్, మధుర గీతాలను గాయనీ గాయకులు ఆలపించి ఆయనకు సంగీత నివాళి అర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీకే రావు, గంటి రామకృష్ణ, పీఎస్‌పీ కశ్యప్, వెంకటేశ్వరరావు, వై. నందకిశోర్, రేణుక రమేష్, గంటి శైలజ, స్వర కళ్యాణి, ఆర్తి చీడి, అనిత తదితరులు తమ గానంతో సంగీతాభిమానులను అలరించనున్నారు.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ, కళా లలిత కళావేదికలో మంగళవారం సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ముకేష్ గాన ప్రస్థానాన్ని, ఆయన అందించిన చిరస్మరణీయ గీతాలను మరోసారి గుర్తుచేసేలా ఈ సంగీత కార్యక్రమాన్ని రూపొందించినట్లునిర్వాహకులుతెలిపారు. సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు







## ఆలోచింపజేసిన ఏడోగది నాటకం







**రవీంద్ర భారతి, హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 8 :**
పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ రఘుబాబు 37వ వర్ధంతి సందర్భంగా స్మృతాంజలి సభ మంగళ వారం రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీజ సాదినేని దర్శకత్వంలో ఏడో గది అనే నాటకాన్ని ప్రదర్శించారు.అంతరించిపోతున్న నాటక రంగాన్ని కాపాడుకోవాలని పలువురు వక్తలు సూచించారు. సమాజంలోని పలు అంశాలపై కళాకారుల ప్రదర్శనలు ఆహుతులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు వివన్ ఆదిత్య, నిర్వాహకులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా 'గోకుల కృష్ణ గోపాలకృష్ణ' సంగీత విభావరి
## 22వ సినీ సంగీత విభావరికి ఏర్పాట్లు పూర్తి







**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శ్రవణ రాగసుధ శ్రవణానందం (SRSS) ఆధ్వర్యంలో 22వ సినీ సంగీత విభావరి 'గోకుల కృష్ణ గోపాలకృష్ణ' కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించనున్నారు.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ రెండవ అంతస్తు హాలులో సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ సంగీత కార్యక్రమం జరగనుంది. శ్రీకృష్ణుని భక్తి, మహిమలను ప్రతిబింబించే సినీ గీతాలతో పలువురు గాయనీ గాయకులు ప్రేక్షకులను అలరించనున్నారు. SRSS సంస్థ అధ్యక్షులు, కార్యనిర్వాహకులు కె. సంతోష్ కుమార్, నాగ శిరీషఆధ్వర్యంలోకార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంస్థ ముఖ్య సలహాదారు, జూనియర్ బాలు నాగ శివరామ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. సంగీతాభిమానులు, శ్రీకృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## రమేష్ నాయుడు సుమధుర గీతాలతో ఆర్‌కే ఎంటర్‌టైనర్స్ సంగీత కార్యక్రమం
## తెలుగు, హిందీ మధుర గీతాల సమాహారం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8:**
ప్రముఖ సంగీత దర్శకుడు కీ.శే. రమేష్ నాయుడు స్మరణలో ఆర్‌కే ఎంటర్‌టైనర్స్ ఆధ్వర్యంలో 23వ కార్యక్రమంగా తెలుగు, హిందీ సినీ గీతాల ప్రత్యేక సంగీత విభావరిని మంగళవారం నిర్వహిస్తున్నారు. 'తాడి సెట్టు తల్లి కాదూ..!', 'కాకినాడ రేవు కాడ..!', 'కడగంటి కొలకుల్లో..!', Yeh Chand Yeh Taare..!' తదితర మధుర గీతాలతో సంగీతాభిమానులను అలరించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించారు. గాయనీ గాయకులు శ్రీమతి కల్పన, శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి పావని, శ్రీమతి కిరణ్మయి తమ గానంతో అలరించనున్నారు.ఈ కార్యక్రమంలో డా. శంకర్ రామిశెట్టి, ఆర్‌కే ఎంటర్‌టైనర్స్‌వ్యవస్థాపకుడు, బహుముఖ గాయకుడు, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ మాజీ అసిస్టెంట్ కమిషనర్ ప్రత్యేకంగా పాల్గొననున్నారు. అలాగే మురళి, రవిప్రసాద్, జగదీశ్, భాస్కర్, మహాదేవ్ తదితరులు




పాల్గొననున్నారు.
హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం 4.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## మాస్ కమ్యూనికేషన్ లో రెండు స్వర్ణ పతకాలు సాధించిన ప్రాన్నుత..

**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 8**
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో దాసి ప్రాన్నుత రెండు స్వర్ణ పతకాలు సాధించారు. మంగళవారం నిర్వహించిన ఓయూ 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్, ఓయూ చాన్స్ లర్ చేతుల మీదుగా ఆమె స్వర్ణ పతకాలు, అవార్డులను అందుకున్నారు. ఈ ఘనతతో ఆమె కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. పెద్దపల్లి జిల్లా కూనారం గ్రామానికి చెందిన ప్రాన్నుత ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌పూర్‌లో జన్మించారు. బెంగళూరు, వరంగల్ లోని కేంద్రీయ విద్యాలయాల్లో విద్యాభ్యాసం చేసిన ఆమె పదో తరగతి, ఇంటర్మీడియట్ లో టాపర్‌గా నిలిచారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా విశ్వవిద్యాలయం (బిఏఎంయూ) లో గ్రాడ్యుయేషన్ లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచారు. ఆ తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో పీజీ పూర్తి చేశారు. ప్రాన్నుత మాజీ భారత వైమానిక దళ అధికారి దాసి ప్రభాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కల్పన దంపతుల




కుమార్తె. దాసి ప్రభాకర్ భారత వైమానిక దళంలో సేవలందించడంతో పాటు కార్గిల్ యుద్ధంలోనూ పాల్గొన్నారు. దేశానికి అందించిన సేవలకు గుర్తింపుగా ఆయన పతకం అందుకున్నారు. తమ కుమార్తె రెండు స్వర్ణ పతకాలు సాధించడం కుటుంబానికి ఎంతో గర్వకారణమని తల్లిదండ్రులు తెలిపారు. ప్రాన్నుత సాధించిన విజయం క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు



Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136